నగర ప్రజలకు, మా ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు సంక్రాంతి శుభాకాంక్షలు...
సోమేశ్వర ఎంటర్ ప్రైజస్
సోమేశ్వర ఫిల్లింగ్ స్టేషన్
IndianOil
మహేంద్ర ట్రేడర్స్

APTEL/2015/65279

V న్యూస్
మన ఊరు - మన వార్తలు
తెలుగు దినపత్రిక

e-mail : vnewsmachilipatnam@gmail.com
e-mail : vnewsindia@gmail.com

Postal Reg.No. MPM/L22/VNEWS/22-24

MALLAIAH SWEETS SINCE 1958 INDIA
సంక్రాంతి శుభాకాంక్షలతో...
Bandarladdu.com
(A Division of Mallaiah Sweets)
మల్లయ్య స్వీట్స్
ఈడేపల్లి - మచిలీపట్నం
సెల్ : 9885 143 303

సంపుటి :9 సంచిక : 220 మచిలీపట్నం, విజయవాడ, కాకినాడ, గుంటూరు, ఖమ్మం, వైఎస్ఆర్ కడప, ఒంగోలు, పొట్టి శ్రీరాములు నెల్లూరు 15-01-2023 ఆదివారం పేజీలు :8 వెల : రూ.3/-

సంక్రాంతి వేడుకల్లో సీఎం జగన్ దంపతులు

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇంట సంక్రాంతి సంబరాలు ప్రారంభమయ్యాయి. సీఎం జగన్ దంపతులు ముందుగా జ్యోతిని వెలిగించి సంక్రాంతి సంబరాల్ని ప్రారంభించారు. అనంతరం గోశాలలో గోపూజ చేశారు సీఎం జగన్ దంపతులు. ఆపై భోగి మంటను వెలిగించిన సీఎం జగన్.. హరిదాసు కీర్తనలు ఆలకించి ఆశీర్వాదం తీసుకున్నారు.

రైతులు, పల్లె ప్రజలతో కలిసి ఏటా సంక్రాంతి వేడుకలు నిర్వహించు కోవడం సీఎం జగన్‌కు ఆనవాయితీగా వస్తోంది. ఈసారి కూడా సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ వేడుకల నిర్వహిస్తున్నారు.

రైతులు, పల్లె ప్రజలతో కలిసి ఏటా సంక్రాంతి వేడుకలు నిర్వహించుకోవడం సీఎం జగన్‌కు ఆనవాయితీగా వస్తోంది. ఈసారి కూడా సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ వేడుకల నిర్వహిస్తున్నారు.

సంక్రాంతి సంబరాల్లో భాగంగా సీఎం జగన్ ఇంటి ఆవరణలో భోగి మంటలు, హరిదాసు కీర్తనలు, సాంస్కృతిక కార్యక్రమాలుహాఏర్పాట్లు చేశారు. వ్యవసాయ సామగ్రి, ఎడ్ల బండ్లు, గడ్డి వాములు, పశుసంపద, కుల వృత్తుల చిత్రాలతో పల్లె వాతావరణాన్ని ప్రతిబింబించేలా ఏర్పాట్లు చేశారు.

ప్రభుత్వ విప్, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి పర్యవేక్షణలో ఈ సంబరాలు నిర్వహిస్తున్నారు. ముఖ్యమంత్రి.. నవరత్నాలతో ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలను అందించిన నేపథ్యంలో గ్రామ సచివాలయం, వైఎస్సార్ విలేజ్ క్లినిక్, రైతు భరోసా కేంద్రాలు తదితర సేవల ద్వారా గ్రామ స్వరాజ్యాన్ని సాక్షాత్కారం చేసిన తీరును కళ్లకు కట్టనున్నారు.హాప్రముఖ శాస్త్రీయ నృత్య కళాకారుడు ఆనంద్ నేతృత్వంలో 'శ్రీనివాస కల్యాణం' ప్రదర్శిస్తారు. ఆర్‌ఆర్‌ఆర్ సినిమాలో కొమ్మా ఉయ్యాల కోన జంపాల.. పాట పాడిన గాయని ప్రకృతి రెడ్డి, అదే సినిమాలో ఎత్తర జెండా.. పాట పాడిన హారిక నారాయణ్, ప్రముఖ జానపద గాయని కనకవ్వ తదితర కళాకారులు ఈ వేడుకల్లో పాలుపంచుకోనున్నారు.

'భోగి' మంటల్లో జీవో నెం.1 కాపీలు.. చంద్రబాబు నిరసన

నారావారిపల్లె : తెలుగు రాష్ట్రాల ప్రజలకు తెదేపా అధినేత చంద్రబాబు సంక్రాంతి శుభకాంక్షలు తెలిపారు. చిత్తూరు జిల్లాలోని నారావారిపల్లెలో నిర్వహించిన 'భోగి ' వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. జీవో నం.1 కాపీలను భోగి మంటల్లో వేసి జగన్ సర్కార్‌కు వ్యతిరేకంగా చంద్రబాబు నిరసన తెలిపారు. పనికిరాని వస్తువులన్నీ 'భోగి' మంటల్లో వేశామన్నారు. ప్రజావేదిక విధ్వంసంతో పాలన మొదలు పెట్టిన సీఎం జగన్.. ప్రజలపై పన్నులు, ఛార్జీల మోత మోగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తెచ్చిన నల్ల చట్టాలను భోగి మంటల్లో వేసి కాల్చామని.. సైకో పాలన పోవాలని ఈ సందర్భంగా కోరుకున్నట్లు చంద్రబాబు చెప్పారు.

రాష్ట్రంలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయి..

"నాడు జనాభా నియంత్రణ పద్ధతులను నేను ప్రోత్సహించాను. దీన్ని ప్రజలు స్వీకరించారు. అయితే ఇప్పుడు ఇంట్లో ఇద్దరు పనిచేస్తున్నారు.. ఒక్కరినే కంటున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రజలు ఎక్కువ మంది పిల్లలను కనాలి. అప్పుడే దేశంలో యువత సంఖ్య పెరుగుతుంది. నేను పుట్టినప్పుడు మా ఊళ్లో చిన్న రోడ్డు లేదు. కనీసం కరెంట్ కూడా లేదు. ఇవన్నీ గుర్తుపెట్టుకుని నేషనల్ హైవేస్ ప్రాజెక్టును తీసుకువచ్చాం. అద్భుతమైన రోడ్లను నిర్మించుకున్నాం. అయితే రాష్ట్ర రహదారులు మాత్రం దారుణంగా ఉన్నాయి. రాష్ట్ర రోడ్లపై తిరిగి నాకూ నడుం నొప్పి వచ్చింది. కానీ ప్రజా సమస్యలపై తిరగాల్సిందే. నేడు రాష్ట్రంలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. దేశంలో ఎక్కువ పెట్రో ధరలు, ఎక్కువ కరెంట్ ఛార్జీలు, ఎక్కువ ఇంటి పన్ను, చెత్త పన్ను ఉన్న రాష్ట్రం మనదే. సంక్రాంతి అంటే పెద్ద పండుగ. ధనికులే కాదు.. పేద వాళ్లు కూడా చేసుకోవాల్సిన అవసరం ఉంది.

నాకు జగన్‌పై ఎలాంటి ద్వేషం లేదు..

ఇప్పుడు రాష్ట్రంలో పరిస్థితి 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' అనే విధంగా మారిపోయింది. భాధతో పెద్ద ఎత్తున మహిళలు, యువత ఇదేం ఖర్మ కార్యక్రమానికి తరలివస్తున్నారు. తమ బిడ్డల భవిష్యత్ కోసం తల్లిదండ్రులు చాలా ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వాలు బిడ్డల భవిష్యత్‌ను తీర్చిదిద్దేలా, అవకాశాలు కల్పించేలా పరిపాలన చేయాలి. కానీ ఈ ప్రభుత్వం తీరు అందుకు పూర్తి భిన్నంగా ఉంది. ప్రశ్నించిన నాపైనా కేసులు పెడుతోంది. నన్ను అడ్డుకుంటోంది. నా సభలకు బందోబస్తు కూడా ఇవ్వడం లేదు. కందుకూరు ప్రమాదానికి కారణం భద్రత ఇవ్వకుండా ప్రభుత్వం చేసిన కుట్ర. నాటి సభకు ఎందుకు పోలీసులను భద్రతగా పంపలేదు..? ఇది ప్రభుత్వ కుట్ర కాదా? గుంటూరు సభలో జరిగిన తొక్కిసలాట కూడా కుట్రలో భాగమే. ఇవన్నీ చూపించి జీవో 1 తీసుకువచ్చారు. మేం ప్రజలను కలవకూడదని ఆంక్షలు పెట్టారు. నేను ప్రజలను కలవకూడదు అని సీఎం జగన్ భావించారు. నాకు జగన్‌పై ఎటువంటి ద్వేషం లేదు. జగన్ తండ్రి వైఎస్ఆర్ నాకు మంచి స్నేహితుడు.

గుర్తుపెట్టుకో పెద్దిరెడ్డి.. లెక్కలు రాసి పెడుతున్నా..

రాష్ట్రంలో వైకాపా పాలనలో అన్ని వర్గాల ప్రజలు నష్టపోయారు. ప్రజల మెడపై కత్తి పెట్టి ఆస్తులు రాయించుకుంటున్నారు. పుంగనూరులో తెదేపా కార్యకర్తలు, నాయకులపై 40 రోజుల్లో 10 కేసులు పెట్టారు. కార్యకర్తలను పండగపూట జైల్లో పెట్టారు. దీనికి పెద్దిరెడ్డి తప్పక అనుభవిస్తాడు. గుర్తుపెట్టుకో పెద్దిరెడ్డి.. దుర్మార్గాలు చేస్తున్న ప్రతి ఒక్కరి లెక్కలు రాసి పెడుతున్నా. ఈ సంక్రాంతి సందర్భంగా చెబుతున్నా.. ఇంతకు ఇంతా చేస్తాం. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా సైకో పాలన పోవడం ఖాయం. వచ్చే ఎన్నికలు తెదేపా, వైకాపాకు మధ్య కాదు. 5 కోట్ల మంది ప్రజలు.. సీఎం జగన్ రెడ్డికి మధ్య జరుగుతాయి.

సంక్రాంతి శుభాకాంక్షలతో...
ఆంధ్ర హాస్పిటల్స్ - మచిలీపట్నం
The people's pulse
(A Unit of Viswadeep Medical Services Pvt. Ltd.,)
D.No.4/124 & 125, Rajupet, MACHILIPATNAM
Phone : 08672-221199, 8466996284 e-mail : ah4mtm@gmail.com
Phone : 08672-221199, 8466996284

సెల్ : 9299990665
9848610665
సంక్రాంతి శుభాకాంక్షలు...!
నవ్యశ్రీ ట్రేడర్స్
ఐరన్ & సిమెంట్
హైస్కూల్ దగ్గర, జిల్లా పరిషత్ సెంటర్ రోడ్డు, మచిలీపట్నం
ఫోన్ : 08672-355805

సంక్రాంతి శుభాకాంక్షలు...!
పోతిరెడ్డిపాలెం గ్రామ ప్రజలకు,
రైతులకు,
ప్రజాప్రతినిధులకు
సంక్రాంతి శుభాకాంక్షలు..
మేకా లవకుమార్(నాని)
పోతిరెడ్డిపాలెం పంచాయితీ మాజీసర్పంచ్ - బందరు మండలం.

మా ఖాతాదారులకు శ్రేయోభిలాషులకు నగర ప్రజలకు
సంక్రాంతి శుభాకాంక్షలు
MANASA SUPER MARKET
మానస సూపర్ మార్కెట్
సెల్ : 9963841150
20/1-బి,లక్ష్మీ టాకీస్ సెంటర్, మచిలీపట్నం

నగర ప్రజలకు
సంక్రాంతి శుభాకాంక్షలు...!
M/s. నాలి నాగభూషణం సన్స్
"S" బీడి డిస్ట్రిబ్యూటర్స్
ఫోన్ : 08672-222648

నగర ప్రజలకు
ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు
మకర సంక్రాంతి
శుభాకాంక్షలు
Happy Pongal
V న్యూస్

సంక్రాంతి శుభాకాంక్షలతో...
S.S.R. DEGREE COLLEGE MACHILIPATNAM
SSR డిగ్రీ కాలేజ్
25-586, KDCC బ్యాంక్ ఎదురుగా, జగన్నాథపురం, మచిలీపట్నం.
కృష్ణాజిల్లా - ఆంధ్రప్రదేశ్. ఫోన్ : 08672-222883, సెల్ : 9177777296
B.Com.,(Comp) B.Sc.,(MPC, MPCs, MECs) గ్రూపులలో
అడ్మిషన్ల కొరకు వెంటనే సంప్రదించండి

V. FASHIONS
Gents & Ladies Wear
క్రిస్మస్ మరియు సంక్రాంతి
ఆఫర్స్
ప్రతి కొనుగోలుపై డిస్కౌంట్ కలదు
లేడీస్‌వేర్ పై
50% వరకు తగ్గింపు
మచిలీపట్నం

మా ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు
సంక్రాంతి శుభాకాంక్షలు..
వాణి స్వీట్స్
vani Bakery
Fort Road Machilipatnam Tel :99850 88772
Balaramunipeta Machilipatnam Tel:9052133622

పల్లెం వీరాస్వామి
92999 96788
నగర ప్రజలకు,
మా ఖాతాదారులకు
సంక్రాంతి శుభాకాంక్షలు...
Berger
శ్యామల ఎంటర్ ప్రైజెస్
పెయింటింగ్ షాపు
సాయిబాబా గుడి ఎదురు రోడ్, జిల్లాకోర్టు సెంటర్, మచిలీపట్నం

ప్రజాస్వామ్య పరిహాస క్రీడ

కింద పడ్డా పైచేయి నాదే అనడమంటే ఇదే. బ్రెజిల్‌లో ఎన్నికల తుది ఫలితాలొచ్చి రెండున్నర నెలలైనా వాటిలో మతలబు ఉందంటున్న తాజా మాజీ దేశాధ్యక్షుడు జైర్ బోల్సనారో మాటలు, ఆయన మద్దతుదారుల చేష్టలు అచ్చంగా అలాగే ఉన్నాయి. ఆ దేశ రాజధాని బ్రసీలియాలోనే సైనిక శిబిరాల సమీపంలో మకాం వేసిన బోల్సనారో భక్తులు సైనిక జోక్యంతోనైనా కొత్త దేశాధ్యక్షుడైన వామపక్ష లూలాను పదవి నుంచి తప్పించాలని పట్టుబట్టడం విడ్డూరం. పది వారాలైనా ఫలితం లేక వందల మంది జనవరి 8వ తేదీ ఆదివారం విధ్వంసానికి దిగిన దృశ్యాలు నివ్వెరపరుస్తున్నాయి.

ఎన్నికల ప్రక్రియపై బురద జల్లి, ప్రజాస్వామ్యానికి పాతర వేసే ప్రయత్నాలు ఆందోళనకరం. సరిగ్గా రెండేళ్ళ క్రితం అధ్యక్ష ఎన్నికల అనంతరం అమెరికాలో జరిగిన పరిణామాలను బ్రెజిల్‌లోని తాజా దాడులు గుర్తుచేస్తున్నాయి. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ ఓటమి పాలైనప్పుడు 2021 జనవరి 6న ఆయన మద్దతుదారులు ఇలాగే వ్యవహరించారు. వాషింగ్టన్‌లోని ఆ దేశ పార్లమెంట్ భవనంపై వారు దాడికి దిగితే, తాజాగా బ్రెజిల్‌లో బోల్సనారో సమర్థకులు అధ్యక్ష భవనం, పార్ల మెంట్ భవనం, సుప్రీమ్ కోర్టులలో చొరబడి, విధ్వంసం సృష్టించారు. ఓటమి పాలయ్యాక జనంలోకి రాకుండా కాలక్షేపం చేస్తున్న బోల్సనారో జనవరి 1న లూలా పదవీ ప్రమాణానికి రెండు రోజుల ముందే అమెరికాకు చెక్కేశారు. కొత్త దేశాధ్యక్షుడికి దండాన్ని అందించే సంప్రదాయాన్నైనా పాటించక ముఖం చాటేయడం ఆయన మనోభావాలకీ, వాస్తవ నిరాకరణ దృక్పథానికీ అద్దం.

గత అక్టోబర్ 30న ముగిసిన బ్రెజిల్ ఎన్నికల్లో అతివాద ఛాందస నాయకుడు, అప్పటి దేశాధ్య క్షుడు బోల్సనారో స్వల్ప తేడాతో ఓటమి పాలయ్యారు. దేశానికి మరోసారి ఘనకీర్తి కట్టబెడతానని ఎన్నికల వేళ వాగ్దానం చేసిన ఆయన ఓ పట్టాన ఓటమిని జీర్ణించుకోలేకపోతున్నారు. ఆ మాటకొస్తే ఎన్నికల్లో ఓటమికి చాలాకాలం ముందు నుంచే ఆయన ఓ పల్లవి అందుకున్నారు. తానంటూ తిరిగి ఎన్నిక కాకపోతే, అది ఎన్నికల్లో మోసం వల్లేనని పాట పాడసాగారు. ప్రజాతీర్పు ప్రతికూలంగా వచ్చాకా ఆ మాటే ప్రచారంలో పెడుతున్నారు. ఆయన సమర్థకుల్లో నల్లవాళ్ళు, తెల్లవాళ్ళు - ధని కులు, పేదలు - యువకులు, వృద్ధులు... ఇలా అందరినీ కలిపిన సూత్రం - కమ్యూని జమ్‌పై విద్వేషం. అంతా కలసి పార్లమెంటరీ చిహ్నాలపై దాడి చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికే విరుద్ధం.హొ

ఈ ఘర్షణల్లో తన ప్రమేయం లేదని బోల్సనారో చేతులు దులుపుకొంటున్నారు. కానీ, ప్రాసంగిక సాక్ష్యాధారాలు విరుద్ధంగా ఉన్నాయి. రాజకీయ ప్రత్యర్థులను 'దొంగలు'గా పేర్కొంటూ, తాను ఓడిపోతే హింస తప్పదని ఎన్నికలప్పుడే ఆయన సెలవిచ్చారు. ఫలితాలు ప్రకటించిన నాటి నుంచి నేటికీ సాగుతున్న ఆయన సమర్థకుల నిరసనలు, విధ్వంసాలు అందుకు ఆచరణరూపమే. వాట్సప్, టెలిగ్రామ్ ద్వారా అనేక రోజుల క్రితమే ఈ దాడులకు వ్యూహం, నిర్వహణ జరిగిందట. బ్రెజిల్‌లోని వివిధ రాష్ట్రాల నుంచి పదులకొద్దీ బస్సుల్లో వచ్చి, విధ్వంసం రేపిన వ్యక్తుల వెనుక బోల్సనారో పాలనలో యథేచ్ఛగా సాగిన పర్యావరణ విధ్వంసక వర్గాల డబ్బు ఉందనీ వినిపిస్తోంది. ప్రజా స్వామ్య పాలనను అడ్డుకోవాలనే ఈ తెర వెనుక వ్యక్తుల వ్యవహారం మరింత ఆందోళనకరం.

రెండుసార్లు అధ్యక్షుడిగా పనిచేసి, 2.5 కోట్ల మందిని దారిద్ర్యం నుంచి విముక్తి కల్పించిన చరిత్ర లూలాది. కమ్యూనిజాన్ని బూచిగా చూపి, అవినీతి ముద్ర వేసి ఓటర్ల దృష్టి మరల్చి, పబ్బం గడుపుకోవాలన్న బోల్సనారో పాచిక తాజా ఎన్నికల్లో పారలేదు. అదీ స్వయంకృతమే. దేశంలో 7 లక్షల పైగా మరణాలతో కరోనా కట్టడిలో వైఫల్యం, అమెజాన్ అడవుల నరికివేత, కునారిల్లిన ఆర్థిక వ్యవస్థ వగైరా ఆయనకు శాపాలయ్యాయి. అయితే, వర్గాలుగా చీలిన సమాజంలో లక్షలాది ప్రజల్లో ఎన్నికల ఫలితాలపై అపనమ్మకం, లూలా అన్నా, వామపక్షమన్నా లేనిపోని భయం కలిగించడంలో బోల్సనారో కొంత విజయవంతమైనట్టే ఉన్నారు. ఇప్పుడదే దేశానికి పెనుశాపం. తాజా విధ్వంసాలను ఆ కోణంలోనూ చూడాలి. బాధ్యులను గుర్తించి, దురంతాలను ఉక్కుపాదంతో అణచాలి.

1980లలో నిరంకుశత్వం నుంచి బ్రెజిల్ బయటపడినా, బోల్సనారోకు సైనిక నియంతృత్వం పైనే మక్కువ. ప్రజాస్వామ్య సంస్థల పట్ల గౌరవం లేని ఆయన అధికారంలో ఉన్నప్పుడు తీవ్ర మితవాదులతో, సంపన్న వర్గాలతో అంటకాగారు. ఆ ప్రయోజనాలకు లూలా అడ్డు అన్నదే ఆయన కడుపు మంట. ఈ సవాలును కొత్త అధ్యక్షుడు ఎంత సమర్థంగా ఎదుర్కొంటారో చూడాలి. ఫాసిస్టు ధోరణులకు అడ్డుకట్ట వేసి, ప్రజాస్వామ్య వ్యవస్థలపై ప్రజల్లో నమ్మకం, గౌరవం కలిగించడం తక్షణ లక్ష్యం. ట్రంప్ ప్రవర్తన నుంచి ప్రేరణ పొందిన బోల్సనారో ఇకనైనా మూర?త్వం వీడాలి. ఓటమిని హుందాగా అంగీకరించాలి. రాజ్యాంగానికి కట్టుబడేలా తన మద్దతుదారులకు నచ్చజెప్పాలి.హొ

ఆగని ఈ ఎన్నికల సంక్షోభం నుంచి ఎంత తొందరగా బయటపడితే 21.5 కోట్ల బ్రెజిలియన్లకూ అంత మంచిది. 'బ్రిక్స్' గ్రూపులో సభ్యదేశంగా, ద్వైపాక్షికంగా బ్రెజిల్‌తో భారత్‌కు సత్సంబంధాలు న్నాయి. బోల్సనారోను గతంలో మిత్రుడిగా భావించిన ప్రధాని మోదీ సైతం ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారిన తాజా ఘటనల్ని ఖండించారు. ప్రపంచంలోని మిగతా ప్రజాస్వామ్యాలూ ముందుకొచ్చి, మితవాద విద్రోహులకు ఊతమివ్వబోమని తెలిసేలా చేయాలి. ప్రజాస్వామ్య సుస్థిరతకు భంగం కలిగే ఏ పరిణామం వాంఛనీయం కాదు. ఎందుకంటే, బ్రెజిల్ హింసాత్మక గతాన్ని విస్మరించలేం. నియంతృత్వాలకూ, నిరంకుశత్వానికీ పేరుబడ్డ దక్షిణ అమెరికాలో కేవలం కొన్ని పదుల వసంతాల ఈ యువ ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఆ దేశ ప్రజలు, పార్టీలదే!

మంత్రి అంబటి నృత్యం

(విన్యూస్, సత్తెనపల్లి) : పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో మంత్రి అంబటి రాంబాబు ఆధ్వర్యాన శనివారం సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం 5 గంటలకే పట్టణంలోని గాంధీ బమ్మ సెంటర్లో భోగి మంటలు వేశారు. ఈ వేడుకల్లో మంత్రి అంబటి రాంబాబు పాల్గన్నారు. సంబరాల్లో భాగంగా బంజారా నృత్య కళాకారులతో కలిసి సరదాగా నృత్యం చేశారు. నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భోగి పండుగా ప్రజలందరికీ సకల భోగభాగ్యాలు అందివ్వాలని అన్నారు. చెడును దహించి మంచిని స్వాగతిండమే ఈ పండుగ ప్రాధాన్యత అని వివరించారు. ఈ వేడుకల్లో పార్టీ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, రాయపాటి పురుషోత్తం, మున్సిపల్ ఆఫీస్ చైర్మన్ కోటేశ్వరరావు నాయక్, కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్ పాల్గొన్నారు.

హై ఓల్టేజ్ యాక్షన్ అండ్ ఎమోషనల్ ఎంటర్ టైనర్ వాల్తేరు వీరయ్య

మూవీ రివ్యూ: మెగాస్టార్ చిరంజీవి –రవితేజ కలయికలో శృతి హాసన్ హీరోయిన్ గా నటించిన సినిమా వాల్తేరు వీరయ్య. కాగా ఈ చిత్రం ఈ రోజు రిలీజ్ అయింది. మరి ప్రేక్షకులును ఈ సినిమా ఏ మేరకు మెప్పించిందో సమీక్షలోకి వెల్లి తెలుసుకుందాం !

కథ : వాల్తేరు వీరయ్య (చిరంజీవి) ఓ కేసు కోసం ఫైట్ చేస్తూ ఉంటాడు. ఈ క్రమంలో ఆ కేసుకు సంబంధించిన సాక్షిని ప్రవేశ పెట్టాలి. దాని కోసం కేసును వాయిదా వేయించడానికి వీరయ్య పాతిక లక్షలు లంచం ఇవ్వాల్సి వస్తోంది. ఆ డబ్బు కోసం వీరయ్య ఓ పని ఒప్పుకుంటాడు. ఇంతకీ ఏమిటీ ఆ పని ?, అసలు వీరయ్య ఏ కేసు కోసం ఫైట్ చేస్తున్నాడు ?, ఈ మధ్యలో అతిథి (శ్రుతి హాసన్) ట్రాక్ ఏమిటి ?, అసలు వీరయ్య గతం ఏమిటి?, వాల్తేరు వీరయ్య (చిరంజీవి)కి విక్రమ్ సాగర్ (రవితేజ) సవతి తల్లి కొడుకు. పరిస్థితులు కారణంగా ఇద్దరు చిన్నతనంలోనే దూరం అవుతారు. వైజాగ్ లో వీరయ్య తన గ్యాంగ్ తో మందు బాటిల్స్, ఎలక్ట్రానిక్ వస్తువులు స్మగ్లింగ్ చేస్తూ ఉంటాడు. అక్కడకి ఎసీపీగా వచ్చిన విక్రమ్ సాగర్ వీరయ్యను ఎలా అడ్డుకున్నాడు?, ఈ క్రమంలో వీరయ్యకే తెలియకుండా జరిగిన పొరపాటు ఏమిటి ? అనేది మిగిలిన కథ.

ప్లస్ పాయింట్స్ : భారీ అంచనాలతో వచ్చిన వాల్తేరు వీరయ్య, ఆ అంచనాలకు తగ్గట్టుగానే.. హై ఓల్టేజ్ యాక్షన్ డ్రామాతో మరియు మెగా ఎంటర్ టైన్మెంట్ తో అలాగే గ్రాండ్ విజువల్స్ తో ఆకట్టుకుంది. సినిమాలో మెగాస్టార్ చిరంజీవి కామెడీ టైమింగ్ తో పాటు కథలోని మెయిన్ ఎమోషన్ కూడా బాగుంది. అలాగే మెగాస్టార్ పాత్రలోని షేడ్స్ ను, శ్రుతి హాసన్ తో సాగే సీన్స్ ను, అలాగే ఫ్లాష్ బ్యాక్ ను.. ఆ ఫ్లాష్ బ్యాక్ లోని రవితేజ క్యారెక్టర్ తో పాటు యాక్షన్ సీక్వెన్సెస్ ను.. ఇలా ప్రతి పాత్రను, ప్రతి ట్రాక్ ను దర్శకుడు బాబీ చాలా బాగా తీర్చిదిద్దారు.హొముఖ్యంగా రవితేజ పాత్రలోని ఎలివేషన్ సన్నివేశాలు విశేషంగా అలరిస్తాయి. ఇక వీరయ్య పాత్రకు చిరంజీవి ప్రాణం పోశారు. రఫ్ అండ్ మాస్ అవతార్ లో మెగాస్టార్ అద్భుతంగా నటించారు. చిరు %--% శ్రుతి హాసన్ ఆన్ స్క్రీన్ కెమిస్ట్రీ కూడా చాలా బాగుంది. మరో పవర్ ఫుల్ క్యారెక్టర్ లో రవితేజ కూడా చాలా బాగా నటించాడు. ఊర్వశి రౌతేలా చేసిన స్పెషల్ సాంగ్ థియేటర్స్ లో విజిల్స్ వేయించింది. కీలక పాత్రలో నటించిన ప్రకాష్ రాజ్ పెర్ఫార్మెన్స్ చాలా సెటిల్డ్ గా చాలా బాగుంది.క్యాథరిన్ నటన కూడా బాగుంది. అలాగే మిగిలిన నటీనటులు కూడా తమ పాత్రలకు పూర్తి న్యాయం చేశారు. బాబీ దర్శకత్వం ఆకట్టుకుంది. కథలోని ప్రధాన పాత్రల పై బాబీ పెట్టిన ఎఫెక్ట్స్ బాగున్నాయి.

మైనస్ పాయింట్స్ : వీరయ్య –రవితేజ పాత్రలు, కథా నేపథ్యం, అలాగే ఇతర పాత్రల చిత్రీకరణ, నటీనటుల పనితీరు బాగున్నా.. కథనం విషయంలో బాబీ చాలా స్లోగా ప్లే నడిపాడు. అయితే, పాత్రల మధ్య ఎమోషన్స్ ను బాగా ఎస్టాబ్లిష్ చేసినా%ొా% కొన్ని చోట్ల మెలో డ్రామాలా అనిపిస్తోంది. దీనికి తోడు పాత్రలు ఎక్కువ అవ్వడం, అలాగే అక్కడక్కడా కామెడీ కోసం పెట్టిన అమవసరమైన డిస్కషన్ సినిమా స్థాయికి తగ్గట్టు లేదు.ఇక సెకండాఫ్ లో కూడా కొన్ని చోట్ల ప్లే స్లోగా సాగింది. ప్రధానంగా కొన్ని సన్నివేశాల్లో గ్రిప్పింగ్ నరేషన్ మిస్ అయింది. దీనికితోడు కొన్ని సన్నివేశాలు కూడా రొటీన్ గానే సాగాయి. ప్రకాష్ రాజ్ ట్రాక్ పూర్తి సినిమాటిక్ గా సాగింది. విలన్ –హీరో మధ్య కాన్ ఫ్లిక్ట్ కూడా ఇంకా బలంగా ఉండాల్సింది.

సాంకేతిక విభాగం : సాంకేతిక విభాగానికి వస్తే.. దేవి శ్రీ ప్రసాద్ అందించిన సంగీతం ఆకట్టుకుంది. దేవి అందించిన నేపథ్య సంగీతం సినిమాకు ఆయువుపట్టుగా నిలిచింది. సినిమాటోగ్రఫీ వర్క్ చాలా బాగుంది. ఎంతో రియలిస్టిక్ గా, గ్రాండ్ విజువల్స్ తో ప్రతి సీన్ ను చాలా బ్యూటిఫుల్ గా చూపించారు. ఎడిటర్ సినిమాలోని స్లో సీన్స్ ను తగ్గించి ఉంటే.. సినిమాకి బాగా ప్లస్ అయ్యేది. నిర్మాతలు నవీన్ ఎర్నేని, రవిశంకర్.వై ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఈ చిత్రాన్ని నేషనల్ రేంజ్ లో భారీగా నిర్మించారు. నిర్మాణ విలువలు చాలా బాగున్నాయి. దర్శకుడిగా బాబీ బాగా ఆకట్టుకున్నాడు.

పూనకాలు లోడింగ్ అంటూ హై ఓల్టేజ్ యాక్షన్ అండ్ ఎమోషనల్ ఎంటర్ టైనర్ గా వచ్చిన వాల్తేరు వీరయ్య బాగా ఆకట్టుకున్నాడు. మెగా ఫ్యాన్స్ కి ఫుల్ కిక్ ను ఇచ్చింది ఈ సినిమా. అలాగే ఇంట్రస్ట్ గా సాగే మెగాస్టార్ – రవితేజ క్యారెక్టరైజేషన్స్ మరియు గ్రాండ్ యాక్షన్ విజువల్స్ అండ్ చిరు కామెడీ టైమింగ్, మెయిన్ సీక్వెన్సెస్ చాలా బాగున్నాయి. కాకపోతే కొన్ని సన్నివేశాలు స్లోగా సాగడం, సెకండ్ హాఫ్ పై ఆసక్తిని తారాస్థాయికి తీసుకువెళ్ళలేకపోవడం వంటి అంశాలు సినిమాకి మైనస్ అయ్యాయి. ఓవరాల్ గా ఈ సినిమా ఆడియన్స్ ను బాగా ఆకట్టుకుంది. మెగా ఫ్యాన్స్ కి ఫుల్ పూనకాలను ఇస్తోంది.

ఒక్క కేసుతో కులంపై పట్టు సాధించిన రౌండి!

(విన్యూస్–మచిలీపట్నం): రాజకీయాలు ఏ రోజు ఎవర్ని పైకి లేపుతాయో.. ఎవర్ని కిందకు పడేస్తాయో చెప్పలేం. అలాగే ఒక్క సంఘటనతో రాత్రికి రాత్రే నాయకులుగా మారే రోజులు. ఈ తరుణంలో తాజాగా ఒక సంఘటన ఉదాహరణగా పేర్కొనవచ్చు. ఆ నాయకుడ్ని తొక్కేశాం అనుకున్న తరుణంలో ఆయనపై ఒక్కకేసు పెట్టించిన వారికే తిరిగి పీకలు మీదకు తెచ్చిందంటే అతిశయోక్తి కాదు. ఇదేమీటి అనుకుంటున్నారా కాస్త ఈ కథనాన్ని చదవండి.

మచిలీపట్నంలో యాదవ సామాజికవర్గ నేతగా జిల్లా గ్రంధాలయసంస్థ చైర్మన్‌గా పదేళ్లు పనిచేసిన రౌండి కృష్ణయాదవ్ 2019 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీని వీడి వైకాపాలో చేరారు. ఈ సమయంలో ఆయన్ని పార్టీలో చేరకుండా జరిగిన ఒత్తిడులు అన్నీ ఇన్నీ కావు. పక్క జిల్లా వెల్లి మరీ జగన్ సమక్షంలో ఆయన వైకాపా కండువా కప్పుకున్నారు. ఆ తర్వాత ఎన్నికల్లో వైకాపా అధికారంలోకి వచ్చింది. ఆయన పార్టీలోకి రాకుండా అడ్డుపడిన వారు ఎమ్మెల్యేగా గెలవడం, ఆతర్వాత మంత్రి కావడం జరిగింది. అక్కడ నుంచి ఆయన మంత్రి పదవి పోయే వరకు వైకాపా కార్యక్రమాలు గాని ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలకు కూడా ఆయన్ని పిలవని పరిస్థితి. పార్టీ నాయకులు కూడా ధైర్యంగా ఆయన్ని కలవలేని స్థితి. ఇలా మూడేళ్లు గడిచిపోయాయి. ఈ క్రమంలో దాదాపుగా అందరూ మరచిపోయారకున్న తరుణంలో సదరు రౌండికృష్ణయాదవ్ వియ్యంకుడు మంత్రివర్గంలో స్దానం సంపాదించారు. అక్కడ నుంచి రౌండి మళ్లీ రాజకీయ తెరమీదకు వచ్చారు. ఎంపి బాలశౌరి పిలుపు మేరకు ఆయనతో పాటు కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఇలా రౌండి ఎంపి వర్గంగా ప్రచారం సాగుతున్న తరుణంలో ఒక సివిల్ కేసులో పోలీసులపై ఒత్తిడి తెచ్చి మరీ రౌండి కృష్ణయాదవ్‌పై కేసు కట్టించారనే ప్రచారం జోరుగా ఉంది.

కేసు నమోదు–యాదవుల్లో సమైఖ్య రాగం!!

రౌండి కృష్ణయాదవ్‌పై కేసు పెట్టి ఎంపి వైపు ఎవరూ వెళ్లినా అంతే అనే హెచ్చరిక చేద్దామనుకున్న వారికి రౌండి కృష్ణయాదవ్ వేసిన పాచికతో దిక్కులు చూశారని సమాచారం. రౌండి తనపై కేసు నమోదు అంశాన్ని సీరియస్‌గా తీసుకుని కులంపై పట్టు సాధించే చర్యలకు ఉపక్రమించారు. కేవలం అసెంబ్లీ నియోజకవర్గంలోనే కాకుండా ఉమ్మడి కృష్ణాజిల్లా నలుమూలల నుంచి సానుభూతిపరులతో జరిగిన ఘటన, కేసు నమోదు అంశాలను విమర్శించేలా చేశారు. ఇక అసెంబ్లీ నియోజకవర్గంలో అయితే యాదవులతో ఏకంగా సమావేశం ఏర్పాటు చేసి యాదవుల జోలికి వస్తే దెబ్బకు దెబ్బ, చర్యకు ప్రతిచర్య ఉండాల్సిందే అని యాదవులే సమావేశంలో ప్రకటించే స్దితికి తీసుకొచ్చారు. ఒక్క కేసుతో కులంపై పట్టు సాధించడం, వైకాపాలో తనకు గల బలాన్ని చూపేందుకు అవకాశం దక్కేలా చేసింది. దీంతో వైకాపా అధినాయకులు కూడా రౌండి కృష్ణయాదవ్‌కు తన సామాజికవర్గంలో గల పట్టును తేలికగా తీసుకోరాదనే దిశలో ఉన్నట్లుగా సమాచారం. రానున్న కాలంలో జరిగే పదవుల భర్తీలో యాదవుల కోటాలో రౌండి కృష్ణయాదవ్ పేరు తప్పకుండా ఉంటుందని ఆయన అనుచరులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా ప్రత్యర్థిని అణచివేయాలని పెట్టించిన కేసుతో తిరిగి తారాజువ్వలా తెరమీదకు రౌండి రావడం ఆయన వ్యతిరేకులు జీర్ణించుకోలేని అంశం. అదీ సంగతి... ఒక్క కేసుతో పట్టు సాధించిన రౌండి కథ...!

బ్లోసేమ్‌హో బిజీ బడ్స్ ప్లే స్కూల్లో అట్టహాసంగా సంక్రాంతి సంబరాలు

(విన్యూస్ – మచిలీపట్నం): మచిలీపట్నం బ్లోసేమ్ బిజీ బడ్స్ ప్లే స్కూల్లో అట్టహాసంగా సంక్రాంతి సంబరాలు జరిగాయి. చిన్నారులు, వారి తల్లి దండ్రులు ఉత్సాహంగా సంబరాల్లో పాల్గొన్నారు. బొమ్మల కొలువులు, సంక్రాంతి అట పాట లతో, సాంప్రదాయ వస్త్రధారణ పోటీలతో సంబరాలు మిన్నంటాయి. బ్లోసేమ్ బిజీ బడ్స్ ప్లే స్కూల్ నిర్వాహకురాలు ఏ కన్య నేతృత్వంలో సంబరాలు జరిగాయి.

బాలయ్య ఫ్యాన్స్ కి 'వీర సింహారెడ్డి' ఫుల్ మాస్ మీల్స్ మూవీ రివ్యూ

123telugu.com
వీరసింహారెడ్డి
GOD OF MASSES

నందమూరి బాలకృష్ణ హీరోగా గోపీచంద్ మలినేని దర్శకత్వంలో వచ్చిన సినిమా 'వీర సింహారెడ్డి'. సంక్రాంతి కానుకగా ఈ సినిమా ఈ రోజు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మరి ప్రేక్షకులును ఏ మేరకు మెప్పించిందో సమీక్షలోకి వెల్లి తెలుసుకుందాం !

కథ : వీర సింహా రెడ్డి (సీనియర్ బాలయ్య) రాయలసీమకి దేవుడు లాంటి మనిషి. పులిచర్ల ప్రాంతానికి అండగా నిలబడుతూ.. సీమ మంచి కోసం అనుక్షణం తప్పిస్తూ ఉంటాడు. అయితే, వీర సింహారెడ్డికి సవతి చెల్లి భానుమతి (వరలక్ష్మి శరత్ కుమార్) అంటే ప్రాణం. ఆమె కోసం తన జీవితాన్నే త్యాగం చేస్తాడు. కానీ భానుమతి మాత్రం వీర సింహారెడ్డి చావు కోసం ముప్పై ఏళ్లుగా ఎదురు చూస్తూ ఉంటుంది. మరోవైపు.. ఇస్తాంబుల్‌లో జయసింహా రెడ్డి (జూనియర్ బాలయ్య) తన తల్లి మీనాక్షి (హనీ రోజ్)తో లైఫ్ లీడ్ చేస్తూ ఉంటాడు. ఈ క్రమంలో జరిగిన కొన్ని నాటకీయ పరిణామాల నేపథ్యంలో ఈషా (శ్రుతి హాసన్)తో జయసింహా ప్రేమలో పడతాడు. ఆమెను పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకుంటాడు. ఆ సమయంలో జయసింహాకి తన తండ్రి వీర సింహారెడ్డి గురించి తెలుస్తోంది. అసలు తండ్రి కొడుకులు ఎందుకు దూరం అయ్యారు ?, ప్రాణంగా ప్రేమిస్తే.. చెల్లి మీనాక్షి, వీరసింహా రెడ్డిని ఎందుకు చంపాలి అనుకుంటుంది?, చివరకు వీర సింహారెడ్డి కథ ఎలా ముగుస్తుంది ?, జయసింహా రెడ్డి తన తండ్రి కోసం ఏం చేశాడు ? అనేది మిగిలిన కథ.

ప్లస్ పాయింట్స్ : వీర సింహారెడ్డిగా, జయసింహా రెడ్డిగా రెండు పాత్రల్లో నటించిన బాలయ్య బాబు ఎప్పటిలాగే తన నటనతో తన మాస్ యాక్టింగ్ తో ఈ సినిమాలో ఉత్తమమైన నటనను కనబర్చారు. ముఖ్యంగా ఇంటర్వెల్ లాంటి కొన్ని ఎమోషనల్ అండ్ యాక్షన్ సన్నివేశాల్లో అలాగే క్లైమాక్స్ లో తీవ్రమైన భావోద్వేగాలను పండించిన బాలయ్య నటన సినిమాకే హైలెట్ గా నిలుస్తోంది. హీరోయిన్ గా నటించిన శ్రుతి హాసన్ తన గ్లామర్ తో తన పాత్రకు న్యాయం చేసింది.హనీ రోజ్ నటన చాలా బాగుంది. ఆమె మంచి నటి అని ఈ సినిమా నిరూపించింది. అలాగే వరలక్ష్మి శరత్ కుమార్ తన నటనతో కీలకమైన తన పాత్రకు పూర్తి న్యాయం చేశారు. ముఖ్యంగా సెకండ్ హాఫ్ లో వచ్చే ఓ ముఖ్యమైన సీన్ లో ఆమె నటన చాలా బాగా ఆకట్టుకుంది. ఇక ఈ సినిమాలో విలన్ పాత్రలో నటించిన దునియా విజయ్ తన వైల్డ్ నటనతో మెప్పించాడు. ముఖ్యంగా తన నిజ స్వరూపం గురించి వరలక్ష్మి శరత్ కుమార్ కు చెప్పే సన్నివేశంలో దునియా విజయ్ నటన చాలా బాగుంది.మరో కీలక పాత్రలో నటించిన నవీన్ చంద్ర కూడా ఆకట్టుకున్నాడు. అలాగే మిగిలిన నటీనటులు కూడా తమ పాత్రల పరిధి మేరకు బాగానే చేశారు. మొత్తమ్మీద బాలయ్య మాస్ ప్రేక్షకులకు ఫుల్ కిక్ ఇచ్చాడు. బాలయ్య డ్యాన్స్ కూడా అదిరిపోయింది.

మైనస్ పాయింట్స్ : గోపీచంద్ మలినేని మంచి మాస్ థీమ్ తీసుకున్నప్పటికీ.. స్లో నేరేషన్ తో, కొన్ని చోట్ల ఈ పవర్ ఫుల్ మాస్ డ్రామాను పూర్తి స్థాయిలో ఆకట్టుకునే విధంగా మలచలేకపోయారు. అయితే కొన్ని యాక్షన్ సన్నివేశాలతో దర్శకుడు ఆకట్టకునే ప్రయత్నం చేసినప్పటికీ.. సినిమాలో కొన్ని కీలక సన్నివేశాలు పూర్తి స్థాయిలో ఆకట్టుకోవు.హొఇక కంటెంట్ మరియు ఆర్టిస్ట్ ల పరంగా చూసుకుంటే సినిమా మీద ప్రేక్షకుడికి పూర్తి స్థాయిలో ఇంట్రస్ట్ పుట్టించే స్కోప్ ఉన్నపటికీ దర్శకుడు మలినేని గోపీచంద్ ఆ ఎలిమెంట్స్ ను వదిలేసి అనవసరమైన సన్నివేశాలతో సినిమా రేంజ్ ను కొంత తగ్గించాడు. మొత్తానికి సినిమా నిండా యాక్షన్ ఉన్నా.. ప్రేక్షకుడు ఇన్ వాల్వ్ అయ్యే విధంగా మాత్రం, ఆ యాక్షన్ ఉపయోగపడలేదు. అలాగే, కథలోని మెయిన్ ఎమోషన్ కూడా సరిగ్గా ఎలివేట్ కాలేదు.

సాంకేతిక విభాగం : ఇక సాంకేతిక నిపుణుల గురించి మాట్లాడుకుంటే.. దర్శకుడు గోపీచంద్ మలినేని టేకింగ్ మాత్రం బాగుంది. అయితే, ఆయన రాసిన స్క్రీన్ ప్లే కొన్ని చోట్ల బాగాలేదు. సంగీత దర్శకుడు థమన్ ఎస్ అందించిన సంగీతం పర్వాలేదు. ఐతే బ్యాక్ గ్రౌండ్ స్కోర్ మాత్రం కొన్ని కీలక సన్నివేశాల్లో అక్కట్టుకునేలా ఉంది. రిషి పంజాబీ సినిమాటోగ్రఫీ వర్క్ చాలా బాగుంది. ఇక ఎడిటర్ నవీన్ నూలి ఎడిటింగ్ వర్క్ కూడా పర్వాలేదు. నిర్మాతలు నవీన్ యెర్నేని, రవిశంకర్ పాటించిన నిర్మాణ విలువలు చాలా బాగున్నాయి.

వీర సింహారెడ్డి అంటూ వచ్చిన ఈ పవర్ ఫుల్ మాస్ అండ్ యాక్షన్ డ్రామా బాగానే ఆకట్టుకుంది. నటసింహం బాలయ్య తన నటనతో సినిమా స్థాయిని పెంచారు. శ్రుతి హాసన్, దునియా విజయ్, వరలక్ష్మి శరత్ కుమార్, హనీ రోజ్ ఈ సినిమాకి ప్లస్ అయ్యారు. కానీ, కొన్ని చోట్ల స్లో నేరేషన్, బోరింగ్ సీన్స్ వంటి అంశాలు సినిమాకి మైనస్ అయ్యాయి. ఓవరాల్ గా ఈ పవర్ ఫుల్ యాక్షన్ డ్రామాలో యాక్షన్ అండ్ కొన్ని ఎమోషనల్ ఎలిమెంట్స్ మాత్రం బాగా ఆకట్టుకున్నాయి. బాలయ్య ఫ్యాన్స్ కి ఈ సినిమా ఫుల్ మాస్ మీల్స్ లాంటిది.

మచిలీపట్నం నగర ప్రజలకు
ప్రజాప్రతినిధులకు, జిల్లా అధికారులకు
సంక్రాంతి శుభాకాంక్షలు
మీ...
వాడపల్లి బాలాజీ
మాజీ చైర్మన్
రంగనాయకస్వామి దేవస్థానం-మచిలీపట్నం

మా ఖాతాదారులకు సంక్రాంతి శుభాకాంక్షలు...!
9985667007
9290879322
బాబులా బిర్యాని
- చికెన్ ధమ్ బిర్యాని - మటన్ ధమ్ బిర్యాని - చికెన్ రోస్టు
మున్సిపల్ పార్కు పక్కన, రాజాగారి సెంటర్, మచిలీపట్నం.

సంక్రాంతి శుభాకాంక్షలు
బి.రవికుమార్
సహాయ సంచాలకులు
విభిన్న ప్రతిభావంతులు, టి.జి. మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ
కృష్ణాజిల్లా, మచిలీపట్నం.

సంక్రాంతి శుభాకాంక్షలతో....
50 YEARS anniversary
శ్రీ సాయినాథ్ ఎంటర్‌ప్రైజెస్
క్లాత్ బజార్, మచిలీపట్నం - 521 001
50వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా స్పెషల్ ఆఫర్స్
Special Exchange Offer
రూ. 1499/-
రూ. 1499/-
రూ. 999/-
ఫోన్ : 08672-222939, సెల్ : 8977895429

సంక్రాంతి శుభాకాంక్షలతో...
శ్రీకృష్ణ హాస్పటల్
డా|| పి. భాస్కర్
MBBS, DCH
7382690897
పిల్లల మరియు శిశు వైద్య నిపుణులు
డా|| ఎం. జయశ్రీ
MBBS, MD (Gen.Medicine)
భాస్కరపురం ఎస్‌బిఐ బ్రాంచి పక్కన,
నిర్మలాకాన్వెంట్ రోడ్డు, మచిలీపట్నం

బాబామందిరంలో గోదాదేవి, శ్రీరంగనాధస్వామి వార్ల కల్యాణమహోత్సవం

(వి న్యూస్, విజయవాడ): మధురానగర్‌లోని ఫ్లైఓవర్ పక్కనున్న భగవాన్ శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా చివరి రోజైన భోగి పండుగ రోజు గోదాదేవి, శ్రీరంగనాధస్వామి వార్ల కల్యాణ ఉత్సవం వైభవంగా జరిగింది. విష్ణుసహస్రనామ మండలి మధురానగర్ వారి ఆధ్వర్యంలో ధనుర్మాసం సందర్భంగా డిసెంబరు 17 నుంచి ప్రతిరోజూ తెల్లవారుఝామున నుంచి పూజా కార్యక్రమాలు విశేషంగా జరిగాయి. శనివారం ఉదయం 10 గంటలకు ప్రారంభమైన గోదాకల్యాణం మధ్యాహ్నం 1.30 గంటల వరకు జరిగింది. విష్ణుసహస్రనామ మండలి కమిటి మధురానగర్ శాఖ అధ్యక్షులు గుర్రం హేమ శివసత్యప్రసాద్, దానేటి వెంకటరావు (విశాఖ), యాసారపు రామారావు దంపతులు వీరితో పాటు మరో అయిదుగురు జంటలు కల్యాణంలో కూర్చున్నారు. భక్తులు విశేషంగా పాల్గొని కల్యాణాన్ని తిలకించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం భక్తులకు కల్యాణప్రసాద వితరణ జరిగింది. మందిర గౌరవ అధ్యక్షురాలు స్థానిక మాజీ కార్పొరేటర్ పిల్లి లక్ష్మీతులసి, పీవిఎల్ఎన్ రాజు దంపతుల ఆధ్వర్యంలో మందిరం ఉపాధ్యక్షులు మలిశెట్టి బాలవర్ధనరావు తదితరులు ఈ కల్యాణ ఉత్సవాల్లో పాల్గొన్నారు.

ఈ ఉత్సవాలు ఈ రోజు సాయంత్రం జరిగిన పవళింపు సేవతో ముగిసాయి.

భాజపాకు ఎదురులేదనుకుంటే పొరబాటే.. ప్రాంతీయ పార్టీల పాత్రే కీలకం : అమర్త్యసేన్

ఢిల్లీ : 2024 సార్వత్రిక ఎన్నికలు పూర్తిగా భాజపాకు అనుకూలంగా ఉంటాయని భావించడం పొరబాటేనని నోబెల్ గ్రహీత అమర్త్యసేన్ అన్నారు. రానున్న ఈ ఎన్నికల్లో ప్రాంతీయ పార్టీలు కీలక పాత్ర పోషిస్తాయని అభిప్రాయపడ్డారు. అలాగే తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీకి తదుపరి ప్రధాని అయ్యే సామర్థ్యం ఉందని వెల్లడించారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలోహౌఈ ఆర్థిక వేత్త దేశంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

'రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రాంతీయ పార్టీల పాత్రే కీలకం. డీఎంకే, తృణమూల్ కాంగ్రెస్ కీలకంగా వ్యవహరిస్తాయని నేను భావిస్తున్నా. సమాజ్‌వాదీ పార్టీ కూడా కానీ.. అది ఎంతవరకు అనేది చూడాలి. భాజపాకు ఎదురునిలిచే పార్టీ లేదనే ఒక ఆలోచనను కలిగి ఉండటం తప్పనుకుంటున్నా. అలాగే కాంగ్రెస్, ఎన్‌సీపీ, జేడీయూ కొత్త పొత్తులకు సిద్ధమవుతున్నాయి. ఈ క్రమంలో ద్విముఖ పోరు భాజపా ఓటమికి దోహదం చేస్తుందని అవి అంచనా వేస్తున్నాయి. మరోపక్క, భారత్ విజన్‌ను భాజపా గణనీయంగా తగ్గించింది. ఈ సమయంలో భాజపాకు ప్రత్యామ్నాయం లేకపోతే మంచిది కాదు. అయితే ఆ పార్టీకి బలంతో పాటు బలహీనతలు కూడా ఉన్నాయి. మిగతా పార్టీలు గట్టిగా ప్రయత్నిస్తే.. దానికి గట్టిపోటీ ఇవ్వొచ్చు' అని సేన్ అభిప్రాయపడ్డారు.

మమతకు ఆ సత్తా ఉంది..

'దేశానికి తదుపరి ప్రధాని అయ్యే సత్తా మమతా బెనర్జీకి ఉంది. అయితే భాజపాకు వ్యతిరేకంగా ఆమె బలాన్ని కూడగట్టగలరనేది ఇంకా రుజువు కాలేదు' అనిహౌఅన్నారు. ఇక కాంగ్రెస్ పార్టీ గురించి ఆయన స్పందించారు. 2024 ఎన్నికల్లో ఆ పార్టీ విజయంపై ఆయన సందేహం వ్యక్తం చేశారు. ఆ పార్టీ బలహీనపడిందన్నారు. అయితే ఆ పార్టీ ఒక్కటే ఒక ప్రాంతానికి పరిమితం కాకుండా జాతీయ స్థాయి విజన్‌ను కలిగి ఉందన్నారు.

భాజపాకు 50 సీట్లు తగ్గొచ్చు.. విపక్షాల గురించి ఆ మాట చెప్పడం కష్టమే..

కోళికడ్ : వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ 2019లో సాధించిన విజయాన్ని పునరావృతం చేయడం అసాధ్యమేనని కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ అన్నారు. గతంతో పోలిస్తే 50 సీట్లను కోల్పోవచ్చని అంచనా వేశారు. కేరళలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ అభిప్రాయం వ్యక్తం చేశారు.

'2019లో భాజపా సాధించిన విజయం.. 2024లో పునరావృతం కాకపోవచ్చు. అలాగే వచ్చే ఎన్నికల్లో మెజార్టీ మార్కుకంటే దిగువకు పడిపోవడం కూడా అసాధ్యమేమీ కాదు' అని థరూర్ వ్యాఖ్యానించారు. అలాగే పుల్వామా, బాలాకోట్ దాడులు చివరి నిమిషంలో ప్రభావం చూపాయని, రానున్న ఎన్నికల్లో ఇలాంటివిహౌరిపీట్ కావనిహౌవెల్లడించారు. కమలం పార్టీ 50హౌసీట్లు కోల్పోవడమనేది ఊహించదగినదే అని అన్నారు. అది ప్రతిపక్షాలకు లాభదాయకంగా మారొచ్చన్నారు. అయితే ఆ సమయంలో విపక్షపార్టీలు కలిసికట్టుగా ముందుకు సాగుతాయా..? అనేది చెప్పడం కష్టమేనని అభిప్రాయపడ్డారు. 2019 ఎన్నికల్లో భాజపా మూడు వందలకు పైగా సీట్లు దక్కించుకుంది.

అలాగే ఆయన వారసత్వ రాజకీయాలపైనా స్పందించారు. 'మనం కాంగ్రెస్ వారసత్వ రాజకీయాల గురించి మాట్లాడేప్పుడు.. దేశం మొత్తం ఉన్న రాజకీయపార్టీల గురించి కూడా గమనించాలి. ములాయం సింగ్ యాదవ్, లాలూ ప్రసాద్ యాదవ్, కరుణానిధి, బాల్ థాక్రే, శరద్ పవార్ పార్టీల్లో వారి తర్వాతి తరం రాజకీయాల్లో ఉంది' అని వెల్లడించారు.

సంక్రాంతి శుభాకాంక్షలు
మా ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు, నగర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు...!
వాసుదేవ మెడికల్స్ అండ్ జనరల్ స్టోర్స్
రామానాయుడు పేట, మచిలీపట్నం
క్లినిక్ నెం : 08672- 225623, సెల్:9393921165

మా ఖాతాదారులకు, నగర ప్రజలకు
సంక్రాంతి శుభాకాంక్షలు
సేల్స్ మరియు సర్వీసింగ్ మా ప్రత్యేకత
నవ్యసాయి ఎంపోరియం
అన్ని రకముల కంపెనీల మిక్సీలు, కుక్కర్లు, గ్రైండర్లు, గ్యాస్‌స్టవ్‌లు, హోల్ సేల్‌గా లభించును.
రాధికా థియేటర్ పక్కన, మెయిన్ రోడ్, మచిలీపట్నం.
సెల్: 9247368334, 9959767011

సొసైటీ సభ్యులకు, రైతులకు, ప్రజా ప్రతినిధులకు
సంక్రాంతి శుభాకాంక్షలు
జోగి శ్రీనివాసరావు
సిఇఓ
బెజవాడ సుబ్రహ్మణ్యం
చైర్‌పర్సన్
సీతారామపురం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్

మా ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు, నగర ప్రజలకు
సంక్రాంతి శుభాకాంక్షలు..!
SUDHA
SINCE - 1975
AN ISO 9001:2008 CERTIFIED COMPANY
సుధ గోల్డ్
గ్యారెంటీ జ్యూయలరీ
Ph:08672 229910
హెడ్ ఆఫీస్ : 12-39, రుస్తుంబాద, మచిలీపట్నం
ఫ్యాక్టరీ ఆఫీస్ : ప్లాట్‌నెం:418,419, జ్యూయలరీ పార్కు, పోతేపల్లి, మచిలీపట్నం

సంక్రాంతి శుభాకాంక్షలు
మచిలీపట్నం నగర ప్రజలకు
ప్రజాప్రతినిధులకు
తెదేపా నాయకులకు
తెదేపా కార్యకర్తలకు
వాలిశెట్టి తిరుమలరావు
తెలుగుదేశం పార్టీ నాయకులు
శ్రావ్య ఇండేన్ గ్యాస్ అధినేత
రాణి చంద్ర ఫ్రెండ్స్ సర్కిల్
33వ డివిజన్ తెదేపా అధ్యక్షుడు - మచిలీపట్నం

పెనమలూరు శాసనసభ్యులు కొలుసు పార్ధసారధి కుటుంబ సభ్యులను పరామర్శించిన టీటీడీ చైర్మన్, పార్టీ సీనియర్ నాయకులు: వైవి సుబ్బారెడ్డి , రాష్ట్ర మంత్రి జోగి రమేష్

(వి న్యూస్, కారకంపాడు): శుక్రవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందిన మచిలీపట్నం మాజీ ఎంపీ కొలుసు పెద్దరెడ్డయ్య కుటుంబ సభ్యులను శనివారం మొవ్వ మండలం కారకంపాడు గ్రామంలో వారి స్వగృహంలో మంత్రి జోగి రమేష్ , పార్టీ సీనియర్ నాయకుడు, టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డిహౌహౌకలని పరామర్శించారు. ఈ సందర్భంగా స్వర్గీయ రెడ్డయ్య తనయుడు,ఎమ్మెల్యే కొలుసు పార్థసారధిహౌని ఓదార్చి వారి కుటుంబ సభ్యులకి ధైర్యం చెప్ప ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట విప్ సామినేని ఉదయభాను , ఇతర ప్రముఖులు స్థానిక ప్రజలు ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వృద్ధులకు పండ్లు పంపిణి

(వి న్యూస్ మచిలీపట్నం): ఎంతటి స్థాయిలో వున్న వృద్దులను ఆదరించి గౌరవించాల్సిన బాధ్యత నేటి యువతపై వుందని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. భోగి పండుగను పురస్కరించుకుని బాబా ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రభుత్వ వృద్ధాశ్రమంలో వృద్దులకు, వికలాంగులకు అరిసెలు, పళ్ళు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ వృద్దులను, వికలాంగులను ఆదరించల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బాబాహౌహౌచేస్తున్న సేవచాలా విలువైనదని, సేవ కార్యక్రమాలు ఇలాగే కొనసాగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బాబా ప్రసాద్, నడకుదిటి అర్జున, పీవీ ఫణి కుమర్, ఆల్ల మాధవ, కొక్కిలిగడ్డ రమేష్, వుకంటీ రాంబాబు, గోకుల్ శివ, సత్యనారాయణ లు పాల్గొన్నారు.

సిరులను ఇచ్చే సంక్రాంతి

- తెలుగు ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన గవర్నర్

(విన్యూస్ – విజయవాడ): ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువారు, ప్రత్యేకించి రాష్ట్ర ప్రజానీకానికి ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ మాననీయ బిశ్వ భూషణ్ హరి చందన్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియ జేశారు. భోగి మంటలు, రంగ వల్లులు, హరి దాసుల కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు, గాలి పటాల సందళ్ళు, ధాన్యపు సిరులు గ్రామ సీమలకు సంక్రాంతి శోభను తీసుకువచ్చాయని గవర్నర్ పేర్కొన్నారు. సంక్రాంతి మన సంస్కృతీ, సంప్రదాయాలను ప్రతిబింబించే అచ్చ తెలుగు పండుగ అన్నారు. పండుగ శుభవేళ తెలుగు లోగిళ్ళలో ఆనంద సిరులు వెల్లివిరియాలన్నారు. భోగి, మకర సంక్రాంతి, కనుమ పర్వ దినాలను ప్రతి కుటుంబం సంతోషంగా జరుపుకోవాలని. ఈ పండుగ సంబరాలు రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి జీవితాల్లో పురోగతిని తీసుకురావాలని గవర్నర్ హరిచందన్ ఆకాంక్షించారు.

వృద్ధ చేనేత కార్మికులకు స్ఫూర్తి ఫౌండేషన్ , సంక్రాంతి కానుక."

(వి న్యూస్ పెడన) : సంక్రాంతి పండుగ సందర్భంగా కప్పలదొడ్డి పేద ,నిరుపేద వృద్ధ ,దివ్యాంగులకు స్ఫూర్తి ఫౌండేషన్ హైదరాబాద్ వారి ఆర్థిక సౌజన్యంతో 50 కుటుంబాలకు సంక్రాంతి కానుకగా నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం బూసం లోకనాధం ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథులుగా పేరిశెట్టి నాగరవి ,లైబ్రరీసైన్స్ అధ్యాపకులు ,శ్రీ బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల పెడన పాల్గొని స్ఫూర్తి ఫౌండేషన్ వారి ఆశయం, ఆలోచన మంచిదని నిరుపేద చేనేత కార్మికులను అక్కున చేర్చుకుని ఇంతమందికి సంక్రాంతి కానుక గా నిత్యావసర సరుకులు అందించడం అభినందించవలసిన విషయమని దాతల దాతృత్వానికి వెలకట్టలేమని అభినందించారు. స్ఫూర్తి ఫౌండేషన్ వారు మంచిగా అభివృద్ధి చెంది కప్పలదొడ్డి లోని మరింత మంది పేద చేనేత కార్మికులకు తమ సహాయ సహకారాలు అందించాలనీ ,దాతల ఆశయాలకు అనుగుణంగా చేనేత కార్మికులు నడచుకోవాలనీ అవసరమైన మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి స్ఫూర్తి వారికి స్ఫూర్తి నివ్వాలని ఆకాంక్షించారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన పేరిశెట్టి విఘ్నేశ్వరరావు మాట్లాడుతూ స్ఫూర్తి ఫౌండేషన్ చేస్తున్న సేవలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బూసం లోకనాధం ,బూసం ధనపతి ,పేరిశెట్టి నాగరవి ,పేరిశెట్టి విఘ్నేశ్వరరావు ,బూసం సోము ,యక్కల తారక చేనేత కార్మికులు పాల్గొన్నారు.

బోగి మంటల్లో తప్పుడు కేసులు ఎఫ్. ఐ.అర్ కాగితాలు, ప్రభుత్వ చీకటి జి ఓ

(విన్యూస్– గన్నవరం): టి.డి.పి. పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు గన్నవరం లో టి.డి.పి నాయకులు మీద పెట్టిన తప్పుడు కేసులు ఎఫ్. ఐ.అర్ కాగితాలు, ప్రభుత్వ చీకటి జి ఓ లను బోగి మంటల్లో వేసి టి.డి.పి.గన్నవరం ఇంచార్జీ బచ్చుల అర్జునుడు తగలబెట్టారు. సైకో పోవాలి సైకిల్ రావాలి అని ప్లే కార్డ్స్ పట్టుకొని బోగి మంటలు నిర్వహించారు.

ఈ సంక్రాంతికి ఐనా నాలుగు సంవత్సరాల ఈ చీకటి పరిపాలన పోయి ఆ దేవుడు చూసి మంచి పరిపాలన రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దొంతు చిన్న, గన్నవరం మండల అధ్యక్షులు జాస్తి వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బోడపాటి రవి, గన్నవరం టౌన్ పార్టీ అధ్యక్షులు జాస్తి శ్రీధర్, జూపల్లి సురేష్, చిరుమామిల్ల సూర్యం,బొర్రా శ్రీను,బూసే నగప్రసాద్,తంగిరాల మల్లీశ్వరి, చిక్కవరపు నాగమణి,బోసు,జాస్తి శేషు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బార్ నిందితుల అరెస్ట్

(విన్యూస్ – మచిలీపట్నం): చిలకలపూడి పిఎస్ పరిధిలో దుర్గా బార్ అండ్ రెస్టారెంట్ లో జరిగిన గొడవలో బాధితుడు హైదర్ ఇచ్చిన హాస్పిటల్ స్టేట్మెంట్ పై చిలకలపూడి పోలీసులు నిందితులను అరెస్ట్ చేశారు.హౌహౌహౌసాక్షులను విచారించిన అనంతరం నిందితులు శరత్ కుమార్, వినీత్ కుమార్, వీరాంజనేయులు, దత్తలను శనివారం ఉదయం 11 గంటల సమయంలో వీరందరూ కలిసి వినీత్ కుమార్ ఇంటిలో దాక్కొని విజయవాడ పారిపోవడానికి యత్నిస్తున్నారని సమాచారంతో చిలకలపూడి సిఐ ఎన్ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఎసై కిషోర్ కుమార్ నిందితులను చాక చక్యంగా పట్టుకున్నారు.

సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన సంక్రాంతి సంబరాలు

(విన్యూస్ – పెడన): సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు జరిగాయి. రంగవల్లులు, మెహంది, పోటీలలో మహిళలు ఎక్కువగా పాల్గొని కార్యక్రమన్ని జయప్రదం చేయగా సంగీత, డ్యాన్స్ పోటీలతో పాటు మ్యూజికల్ చైర్స్ లాంటి పోటీలలో చిన్నారులు ప్రతిభను కనపర్చారు. చూపరులు ఎంతో ఆసక్తిగా తిలకించిన ఈ సంబరాలు చాలా బాగున్నాయి అని ఆనందం వ్యక్తం చేశారు. హౌ్రవతి విభాగంలో పోటీలలో గెలుపొందిన వారికి 1,2,3 ప్రైజ్ లతో పాటు పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతి అందించడం సహాయ ఫౌండేషన్ సేవనిరతికి నిదర్శనం పలువురు పేర్కొన్నారు. ముఖ్య అతిధులుగా ఆలయ ఈఓ తిక్కిశెట్టి మోహన్ రావు,ప్రముఖ న్యాయవాది, సహాయ లీగల్ సెల్ చైర్మన్ లంకిశెట్టి బాలాజీ, స్థానిక 1వార్డ్ కౌన్సిలర్ బళ్ల పద్మావతి, సహాయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎండి ఉస్మాన్ బాషా ముఖ్య అతిధులుగా గజారుహౌకాగా ఈ కార్యక్రమంలో సంగీత గురువులు కాళీపట్నం ఉమ, శాంతి, కళాంజలి విద్యాలయం టీచర్లు రంగవల్లులు, మెహంది పోటీలకు జడ్జీలుగా వ్యవహరించారు.హౌఈ కార్యక్రమంలో సహాయ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు మామిడి ప్రసాద్, గౌరవ అధ్యక్షులు మెట్ల చిన్న,కోశాధికారి తాత సాయిరాం, పట్టణ వైసీపీ నాయకులు, విజయనంద కాలేజీ అధ్యాపకులు ఉమ్మిటి విద్యాధర్, సహాయ ఫుడ్ కమిటీ చైర్మన్ రౌతుల ప్రసాద్, సహాయ విద్య విభాగం చైర్మన్ మట్టా రాధ కృష్ణ మూర్తి, పర్యావరణ విభాగం చైర్మన్ కటకం నాగ కుమార్,మీడియా విభాగం కాగిత సాంబశివరావు,కోన వెంకటేశ్వరమ్మ, కునపరెడ్డి లక్ష్మీ ,నందం నాని తదితరులు పాల్గొన్నారు.

V స్మార్ట్ యాడ్స్

Insurance
యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా అన్ని రకాల వాహనాలకు ఇన్సూరెన్స్ చేయించబడును.
ఇన్సూరెన్స్ చేయించుకోదలచిన వారు సంప్రదించండి:
టి.సి.ఎన్ శ్రీనివాస్.
9246761404
08672-221097

మస్కిటో డోర్స్&విండోస్
చక్రిస్ మస్కిటోడోర్స్&విండోస్...
అల్యూమినియమ్ మస్కిటో డోర్స్&విండోస్ తయారు చేయబడును. మరియు రిపేర్ చేయబడును.
సంప్రదించండి:
చక్రిస్ మస్కిటోడోర్స్&విండోస్
గొడుగుపేట-మచిలీపట్నం
సెల్:9182197822
9121605277

వి స్మార్ట్ యాడ్స్ కేవలం రూ.100/-లకే స్మార్ట్ యాడ్..

సంప్రదించండి
9848667347



శ్రీ శివరామకృష్ణ జ్యోతిష్యాలయము
సంప్రదించండి :
96407 54054-91828 17435

తక్కువధరకే ప్రకటనలు
ఇల్లు/స్థలం అమ్మలన్నా, కొనాలన్నా, అద్దెకు ఇవ్వాలన్నా, ఉద్యోగం కావాలన్నా, ఉద్యోగులు కావాలన్నా తక్కువ ధరతో విన్యూస్‌లో ప్రకటన ఇచ్చి నిశ్చింతంగా ఉండండి.
మరిన్ని వివరాలకు సంప్ర:
9848667347

ఆర్గానిక్ తేనె
సెల్:7981850205
ఆర్గానిక్ తేనె
మచిలీపట్నంలో...
ఆర్గానిక్ తేనె కోసం
సంప్రదించండి:
7981850205

అమ్మబడును
మచిలీపట్నం శివారు రాడార్ కేంద్రం దగ్గర కళ్యాణీటౌన్‌షిప్‌లో 300గజాల ఫ్లాట్ అమ్మబడును.
కావల్సిన వారు సంప్రదించండి:
సెల్: 7032931205
సంప్రదించు వేళలు:
ఉదయం11 - 2పిఎం

అద్దెకు ఇవ్వబడును
జిల్లా కోర్టు సాయిబాబగుడి ఎదురురోడ్డులో తూర్పు ఫేస్‌లో 1,2 ఫ్లోర్లలో కమర్షియల్ స్పేస్ అద్దెకు ఇవ్వబడును. బ్యాంకులకు, డాక్టర్లకు మొ॥గు వారు సంప్రదించండి. లిఫ్టు సౌకర్యం కలదు.
సంప్రదించండి:
7997883575
9347576464
9515237110

మచిలీపట్నం పరిసర ప్రాంత ప్రజలకు సదవకాశం
వాటర్ సర్వీసింగ్ & ఇంజన్ ఆయిల్ (జనరల్ సర్వీస్‌తో)
కేవలం రూ. 449/-లకే బైక్ జాబ్ కార్డు ఇవ్వబడుతుంది.
సెల్ : 7396 7396 79
సెల్ : 9848520822

వంట మనిషి కావలెను
మచిలీపట్నం జల్దువారితోట డీమార్టు వెనుక నలుగురు గల కుటుంబంనకు వంట మనిషి కావలెను.
(నాన్‌వెజ్)
సంప్రదించండి:
(ఉదయం10 నుంచి2గంటల)
సెల్:7032931205

స్థలం అమ్మబడును.
దోకిపర్రు వెంకటేశ్వరస్వామి గుడి సమీపంలో నిడుమోలు-కౌతవరం మెయిన్ రోడ్డులో 16సెంట్ల భూమి అమ్మకానికి కలదు. 60-120 సైజులో గల కమర్షియల్ భూమి కావల్సిన వారు వెంటనే సంప్రదించండి:
సంప్రదించండి:
7997883575
9347576464

గుడివాడలో భోగి మంటల్లో మంత్రుల చిత్ర పటాలు

(వి న్యూస్, గుడివాడ): జనసేన పార్టీ కార్యాలయం ముందు బూరగడ్డ శ్రీకాంత్(ఇంచార్జి) ఆధ్వర్యంలో భోగిమంటలు వేసి అలాగే రాష్ట్ర మంత్రులు పవన్ కళ్యాణ్ పైన చేసిన విమర్శలకు రాష్ట్ర మంత్రుల చిత్రపటాలలో భోగిమంటలు వేసి ఇప్పటికైనా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేసి ప్రజల కోసం నిలబడాలని, అంతేగాని పవన్ కళ్యాణ్‌హూహూపైన వ్యక్తిగత విమర్శలు చేస్తే సహించేది లేదని అన్నారు. ఈ మంత్రలకు తమ శాఖ మీద పట్టు లేదని తమ శాఖ మీద చర్చించే పరిజ్ఞానం లేని ఆవివేకులని అన్నారు. మీరు ఇలాగే పవన్ కళ్యాణ్‌హూహూపైన విమర్శలు చేస్తే ప్రజల నుంచి తిరుగుబాటు తప్పదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కొదమల గంగాధర్ రావు (జిల్లా కార్యదర్శి),ఇంటూరి గజేంద్ర (మండల అధ్యక్షుడు),మజ్జి శ్రీనివాసరావు, సాయన రాజేష్, సుంకర వెంకట్, వడ్డాది లక్ష్మి కాంత్, వెంకటరమణ, జనార్దన్ రావు,వెంకటేశ్వరరావు, జేమ్స్, తదితరులు పాల్గొన్నారు

శాప్ లీగ్ షూటింగ్ బాల్ బాలుర విజేత కృష్ణ జిల్లా.

(వి న్యూస్ విజయవాడ): శనివారం నాడు ఎనికేపాడులో గల విజయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్ కళాశాల ప్రాంగణంలో జరిగిన శాప్ లీగ్ షూటింగ్ బాల్ పోటీల విజేతలకు బహుమతులు అందజేయడానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ షూటింగ్ బాల్ ప్రధాన కార్యదర్శి పరుశ రాముడు విచ్చేసి బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ షూటింగ్ బాల్ క్రీడా అభివృద్ధి చెందుతుందని ఈ క్రీడకు ఇప్పుడిప్పుడే ఆదరణ లభిస్తుందని షూటింగ్ బాల్ ఆడి క్రీడాకారుల సంఖ్య జిల్లాల్లో పెరుగుతుందని ఇది హర్షించదగ్గ విషయమని ప్రధాన కార్యదర్శి పరుశ రాముడు తెలిపారు. రాష్ట్రస్థాయి బాలుర విజేతగా కృష్ణా జిల్లా జట్టు నిలిచింది ద్వితీయ విజేతగా గుంటూరు సాధించగా చిత్తూరు జిల్లా జట్టు తృతీయ స్థానంతో సరిపెట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు మురళి, జాయింట్ సెక్రెటరీ నరేష్ బాబు, మరియు వివిధ జిల్లాల కార్యదర్శి నాగరాజు, కిరణ్ కుమార్, గణేష్ ,అనిల్, శ్రావణి అజీమ్ భాష ,పరమేశ్వర్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నందిగామ పోలీస్ స్టేషన్ ఆవరణలో సంక్రాంతి సంబరాలు...

(విన్యూస్ -నందిగామ): నందిగామ పోలీస్ స్టేషన్ ఆవరణలో సిఐ సతీష్ పర్యవేక్షణలో ఘనంగా సంక్రాంతి సంబరాలు జరిగాయి.భోగి మంటల వెలుగులు భోగభాగ్యాల భోగితో సంక్రాంతికి సీఐ సతీష్ స్వాగతం పలికారు. భోగి వేడుకల్లో మహిళా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. సీఐ సతీష్ ఆధ్వర్యంలో మహిళా పోలీస్ సిబ్బందికి సంక్రాంతి రంగవల్లుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో గెలుపొందిన వారికి పట్టణంలోని జిల్లా 16 వ అదనపు కోర్ట్ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఈశ్వర ప్రగడ రంగారావు చేతుల మీదుగా బహుమతులను అందజేశారు.

నూజివీడు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

(వి న్యూస్ నూజివీడు): సంక్రాంతి పండుగ సందర్భంగా ఐద్వా, యువజన సంఘం, శ్రామిక సంఘ సంయుక్త అధ్వర్యంలో స్థానిక నూజివీడు కు చెందిన10వ వార్డు, 15 వ వార్డు లలో మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహించడం జరిగింది. మొదటి బహుమతి వెట్ గ్రైండర్, రెండవ బహుమతి కుక్కర్, మూడవ బహుమతి 3 హాట్ బాక్సుల సెట్టు, పాల్గొన్న వారికి కన్సోలేశన్ బహుమతులు అందించడం జరిగింది. 10 వ వార్డులో మునగా మౌనిక, నడికొప్పు లలిత, రంగు ఆదిలక్ష్మి, 15 వ వార్డులో ఎన్. జ్యోతి, సిహెచ్ చిట్టెమ్మ, ఎన్ మరియమ్మ లు మొదటి, రెండవ మరియు మూడవ బహుమతులు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ కు చెందిన హీటెక్ కంట్రోల్స్ సంస్థ, స్థానిక స్నేహ రైడ్స్ వారు విజేతలకు బహుమతులు స్పాన్సర్ చేయగా ప్రజాసంఘాల నాయకులు నందూరి పద్మాంజలి, పుట్టి కమల, ఎస్ కే డి ప్రసాద్, జీ. రాజు చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందించారు. వార్డుల్లో మహిళలు హాజరయ్యారు.

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

(వి న్యూస్ వరంగల్): వరంగల్ జిల్లా రంగశాయిపేట ఏరియా కమిటీ జక్కలొద్ది లక్ష్మిపురం (బెస్తం చెరువు) సిపిఎం పార్టీ ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ కేవీపీస్ ఐద్వా సీఐటీయూ ప్రజా నాట్య మండలి ఆవాజ్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా శనివారం ముగ్గుల పోటీలను నిర్వహించారు వరంగల్ నగరంలో జక్కలొద్ది బెస్తం చెరువు వివిధ ప్రాంతలకు చెందిన మహిళలు ఈ ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి రంగయ్య , రంగశాయిపేట ఏరియా కార్యదర్శి మాలోతు సాగర్ ముఖ్య అధితులుగా హాజరైనారు జిల్లా కార్యదర్శి రంగయ్య మాట్లాడుతూ ఐక్యత కోసం ఆటలు దేశ ప్రగతి కోసం పాటలు అదే గాక మహిళల పురోగతి ఎదుగుదల కోసం ఈ పోటీలు అన్నారు ఏరియా కార్యదర్శి మాలోతు సాగర్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని అన్నారు సామాజిక అభ్యుదయ సంస్కృతిక కార్యక్రమలు నిర్వహించడం చాలా సంతోషకరం అన్నారు ఈ పోటీలు మహిళలకు ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు కుల మత వర్గాలకు అంతీతంగా పోటీలను నిర్వహిస్తు మరోవైపు సదస్సులు సమావేశంలు నిర్వహించి మహిళలు హక్కుల కోసం మహిళలందరురు ముందుందలని అన్నారు ఇలాంటి పండుగలు ఎన్నో జరుపుకోవాలని అందరి కుటుంబాలలో బోగి సంక్రాంతి, కనుమ పండుగ ల తో ప్రతి కుటుంబాలు సుఖ సంతోషలతో ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి. సాంబమూర్తి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చుక్క ప్రశాంత్ కెవిపిఎస్ ఏరియా కార్యదర్శి ఉసిల్ల కుమార్ ఐద్వా ఏరియా మహిళా కార్యదర్శి మాలోతు ప్రత్యుష సీఐటీయూ ఏరియా కన్వీనర్ గణేపాక ఓదెలు ప్రజా నాట్య మండలి అధ్యక్ష కార్యదర్శులు దసరాపు అనీల్ దుర్గయ్య సోషల్ మీడియా కార్యదర్శి గజ్జ చందు ఆవాజ్ కమిటీ కార్యదర్శి ఎండి అజ్జు సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శులు కమిటీ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

సంస్కృతి సాంప్రదాయాలను ముందు తరాలకు అందించాల్సిన బాధ్యత నేటి తరానికి ఉంది

(వి న్యూస్ హనుమాన్ జంక్షన్): సంస్కృతి సాంప్రదాయాలను బ్రతికిస్తూ ముందు తరాలకు అందించాల్సిన బాధ్యత నేటి తరానికి ఉందని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి ముమ్మనేని సుధీర్ కుమార్ అన్నారు. శనివారం స్థానిక పారిశ్రామికవేత్త పుట్టుకుంటసతీష్ కుమార్ ఫామ్ హౌస్ లో ఘనంగా సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. ముగ్గులు, గంగిరెద్దులు విన్యాసాలు, హరిదాసుల హరి కీర్తనలతో సంబరాలు వేడుకగా జరిపారు. న్యాయమూర్తి సుధీర్ కుమార్ ఫామ్ హౌస్ లోని కృష్ణ మందిరంలో పూజలు జరిపారు. అనంతరం ఆయన భోగిమంటను వెలిగించారు. ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. పుట్టగుంట సతీష్ కుమార్ కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో కలిసి సంక్రాంతి సంబరాలను ఏటా జరుపుతూ సాంప్రదాయాన్ని కొనసాగించడం అభినందనీయమన్నారు. తెలుగువారి పెద్ద పండుగలో చివరిదైన సంక్రాంతి అతి ముఖ్యమైనదని, ఈ పండుగను ప్రజలు ఆనందంగా జరుపుకోవాలని కోరుతూ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పుట్టగుంట కుటుంబ సభ్యులు, ఏలూరు మాజీ ఎంపీ మాగంటి బాబు, స్థానిక ప్రముఖులు నందిగామ స్వామి , మేడికొండ రామకృష్ణ , లింగం రాజారావు, చలసాని శ్రీనివాసరావు, చలసాని వెంకటేశ్వరరావు, అట్లూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాలకు నిలయంగా హోర్డింగ్ లు,ఫ్లెక్సీలు, పట్టించుకోని అధికారులు



(వి న్యూస్, సత్తెనపల్లి): సత్తెనపల్లి పట్టణంలోని మునిసిపల్ అనుమతులతో ఉన్న హెర్డింగ్లు ఎన్ని పట్టణంలో ఏ వైపు చూసిన ఫ్లెక్సీల మయంనే అని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్న ప్రజానీకం పట్టణంలోని జనావాసాల మధ్య తిరిగే ప్రాంతాల్లో ఉన్న హోర్డింగ్ లకు ఫిట్నెస్ కలిగి ఉన్నట్లేనా.. సెంటర్ పోల్స్ మీద ఫ్లెక్సీల వేస్తున్న, అధికారుల అనుమతులు అక్కర్లేదా హెూర్డింగ్ లకు సంబంధించిన తగిన జాగ్రత్తలు తీసుకొని, కట్టే వారి సిబ్బంది లేక ఎవరో పని తెలియని వారు పట్టణంలో పలుమార్లు వచ్చి కట్టేటప్పుడు అవాంఛనీయ సంఘటనలు జరిగిన సందర్భాలు చాలా ఉన్నాయి.గతంలో సత్తెనపల్లి పట్టణ తాలూకా సెంటర్ వద్ద గల కోర్టు ముందు భాగంలో, శనివారం అదే సంఘటన మరలా అక్కడే జరగటం, అలానే గార్లపాడు బస్ స్టాండ్ సెంటర్ వద్ద గల పాత గ్రంధాలయం మీద ఎక్కి బ్యానర్లు కడుతుండగ ముందు వైపు గల విద్యుత్ తీగలు తగిలి పక్క బిల్డింగ్ పడిన ఘటనలు మూడు జరిగాయి. గతంలో రోడ్ల మీద ఫ్లెక్సీ లు వేసిన వారు రెండు రోజులు మాత్రమే ఉంచాలని,అది కూడా అధికారుల అనుమతి తీసుకోనీ వేసుకోవాలన్నారు.స్వయానా మా పార్టీకి చెందిన వారివైన తీసేయాలని స్వయానా నియోజక వర్గ ఎమ్మెల్యే అంబటి రాంబాబు అప్పట్లో అధికారులకు సూచించారు.

అప్పట్లో హెూర్డింగ్ ల విషయంలో మున్సిపాలిటీకి లక్షలలో రావాల్సిన బకాయి విషయంలో శాసన సభ్యులు వారి దృష్టికి తీసుకెళ్లగా వారి ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించి నోటీసులు జారీ చేసి,నగదు కట్టించిన విషయం విదితమే.ఇప్పుడు మాత్రం తూతూ మంత్రంగా నామ మాత్రంగా మమ అని పట్టి పట్టనట్లు, హౌపట్టణ ప్రణాళిక అధికారులు వదిలేస్తున్నారు.ఇప్పటికైనా ఫ్లెక్సీలు,హోర్డింగ్ ల విషయంపై మునిసిపల్ పట్టణ ప్రణాళిక అధికారులులి దృష్టి సారించాలని,ప్రధాన రహదారి పక్కన ఉండే హెూర్డింగ్ ల ఫిట్ నేస్ పరిశీలించి ప్రజా ప్రయోజనాల దృష్ట్యా,ప్రాణాలకు ఏటువంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.

రావి ఆధ్వర్యంలో "టీడీపీ శ్రేణుల" సంక్రాంతి సంబరాలు

"సైకో పోవాలి సైకిల్ రావాలి" అంటూ నినాదాలు

భోగిమంటల్లో పలు ప్రభుత్వ జీవో కాపీల దగ్ధం

ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపిన రావి

(వి న్యూస్ గుడివాడ): కృష్ణాజిల్లా గుడివాడ పట్టణంలో తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి రావి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులంతా సంక్రాంతి సంబరాలను జరుపుకున్నాయి. ముందుగా మాజీ ఎమ్మెల్యే రావి ఈ సంబరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 1తో పాటు పలు జీవో కాపీలను భోగి మంటల్లో వేసి దగ్ధం చేశారు. "సైకో పోవాలి సైకిల్ రావాలి" అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రావి తెలుగు రాష్ట్రాల ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రావి మాట్లాడుతూ తెలుగు ప్రజల అతిపెద్ద పండుగ సంక్రాంతిని మూడు రోజుల పాటు జరుపుకుంటారన్నారు. తొలి రోజు భోగి, రెండో రోజు సంక్రాంతి, మూడో రోజు కనుమను కుటుంబమంతా కలిసి సందడిగా జరుపుకుంటారని చెప్పారు. ఈ సంక్రాంతి పండుగ ప్రతి కుటుంబంలో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. గత నాలుగేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం చీకటి జీవోలను తీసుకువస్తూనే ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిలో భాగంగానే జీవో నెంబర్ 1 విడుదల చేసి ప్రజలకు స్వేచ్ఛ లేకుండా చేశారన్నారు. అటువంటి జీవో కాపీలను భోగి మంటల్లో వేసి తగలబెట్టామని తెలిపారు. వైసిపి ప్రభుత్వంలో తీసుకున్న నిర్ణయాలన్నీ ప్రజా వ్యతిరేకంగానే ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రజలు సైకో పోవాలి సైకిల్ రావాలని కోరుకుంటున్నారని చెప్పారు. 2024 ఎన్నికల్లో తనకు ఒక్క అవకాశం కల్పిస్తే గుడివాడ నియోజకవర్గ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని రావి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు యార్లగడ్డ సుధారాణి, పోలాసి ఉమామహేశ్వరరావు, సునీత, సర్కార్, వసంతవాడ దుర్గారావు, ముళ్లపూడి రమేష్ చౌదరి, మజ్జాడ నాగరాజు, షరీఫ్, నెరసు కాశి, జబీన్, సింగవరపు ప్రభాకర్, మెరుగుమాల బ్రహ్మయ్య, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

జీవో నెంబర్ 1 కాపి కాల్చివేత

(వి న్యూస్ కానూరు): ఇటీవల ఈ రాష్ట్రంలో సభలు సమావేశాలు నిర్వహించకూడదని జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చిన జీవో నెంబర్ 1 కాపీ నీ తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు కానూరు గ్రామంలో భోగి మంటలో వేసి కాల్చివేయడం జరిగింది. ఈ రాష్ట్రంలో ప్రతిపక్షాలకి ఒక రూల్ అధికార పక్షం కి ఒక రూల్ అన్నట్టు వ్యవహరిస్తున్నారు. ఇటీవల జగన్మోహన్ రెడ్డి రాజమండ్రి లో పర్యటించినప్పుడు జనాలను పెద్ద ఎత్తున రోడ్లపైన మార్కెట్లు కట్టి సమావేశాలు నిర్వహించినప్పుడు జీవో నెంబర్ 1 వర్తించలేదా. మొన్ననే హైకోర్టు కూడా జీవో నెంబర్ వన్ సస్పెండ్ చేయడం శుభపరిణామం.అలాగే రైతులు ఎన్నో కష్టాలు పడి పండించిన పంటను కొనడానికి నానా ఆవస్తులు పెట్టిస్తున్నారు. తక్షణమే రైతులు పండించిన పంటను ఎటువంటి ఇబ్బందులు లేకుండా తీసుకోవాలని కలర్ మారిన ధాన్యాన్ని సరసమైన ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో, చిటికెను అయ్యప్ప, ఏవన్ రామాంజనేయులు,గోపు వెంకటరమణ, బొల్లిశెట్టి నాని, రంగా, గోపు నరేష్, ఇవన సత్యనారాయణ, వీర చిన్న, ఇవన వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ సభ్యులకు, రైతులకు, ప్రజా ప్రతినిధులకు
సంక్రాంతి శుభాకాంక్షలు
డి. వెంకటేశ్వరరావు
సిఇఓ
తుమాటి భాస్కరరావు
ఛైర్‌పర్సన్
గుండుపాలెం గాంధీ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లి.
గుండుపాలెం, మచిలీపట్నం మండలం

మా ఖాతాదారులకు, నగర ప్రజలకు
సంక్రాంతి శుభాకాంక్షలతో...
Ln. D. Umamaheswara Rao
Proprietor
Cell: 9849430029
SYAM
GOLD COVERING WORKS
D.No. 3/276-1, Inugudurupet, MACHILIPATNAM - 521 001

అన్ని రకముల బంగారు ఆభరణముల పై
తరుగు 6% మాత్రమే
సంక్రాంతి ఫెస్టివ్ కలెక్షన్స్
JAN 2nd -21st
ఎటువంటి మజూరి లేదు
రాళ్ళపై ధర లేదు
HYDER JEWELLERS
హైదర్ జ్యుయలర్స్
విజయవాడ రోడ్, మచిలీపట్నం. ఫోన్ : 96660 37777.

శ్రీలక్ష్మి ఇంటీరియర్ డిజైన్
నగర ప్రజలకు
సంక్రాంతి
శుభాకాంక్షలు..!
ఇంటీరియర్ వర్క్స్ చేయబడును
అడుగుకి రూ. 400 నుండి కబోర్డ్స్ వర్క్ చేయబడును.
8121260855, 8522033566

K. RAVI RAJA
K. GANESH KUMAR
cell:9290737446
9290936983
నగర ప్రజలకు
సంక్రాంతి
శుభాకాంక్షలు...!
బందరు మషాళ
కె. రవిరాజా
స్వీట్స్ & హాట్
షాపు : రేవతి థియేటర్ ఎదురుగా, రేవతి సెంటర్, మచిలీపట్నం
ఇల్లు : డో.నెం:24/10, రాజాగోల్డ్ కవరింగ్ వీధి,
రామానాయుడుపేట, మచిలీపట్నం.

భోగి పండుగ ప్రతి ఇంటా కొత్త వెలుగులను తీసుకురావాలి

- రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు

(విన్యూస్,విజయవాడ): తెలుగు వారి అతి పెద్ద పండుగ సంక్రాంతి ప్రజలందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఆకాంక్షించారు. మూడురోజులపాటు జరిగే సంక్రాంతి ఉత్సవాలలో భాగంగా నియోజకవర్గంలో శనివారం తెల్లవారుజాము నుంచి ప్రజలు భోగి మంటలను వేశారు. 23వ డివిజన్ బీసెంట్ రోడ్డులో భోగి వేడుకలను వైఎస్సార్ సీపీ డివిజన్ ఇంఛార్జి ఆత్మకూరు సుబ్బారావు, డివిజన్ కోఆర్డినేటర్ ఒగ్గు విక్కీలతో కలిసి మల్లాది విష్ణు ప్రారంభించారు. యువత, మహిళలు కేరింతలు కొడుతూ సందడి చేశారు. తమ కష్టాలు, బాధల్ని అగ్ని దేవుడికి ఆహుతి చేస్తూ సుఖసంతోషాలు ప్రసాదించాలని.. భోగి మంటల చుట్టూ తిరుగుతూ తమ ఆనందాల్ని పంచుకున్నారు. ఏటా బీసెంట్ రోడ్డులో భోగి వేడుకలను నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తోందని ఈ సందర్భంగా మల్లాది విష్ణు తెలిపారు. ఈ వేడుకలతో నగరానికి పల్లె కళ వచ్చిందన్నారు. తెలుగు వారి సంస్కృతి సంప్రదాయాలకు 'సంక్రాంతి' ప్రతీక అని మల్లాది విష్ణు అన్నారు. కష్టించి పండించిన పంట సిరి చేతికొచ్చిన ఆనందంలో కళ్ళల్లో విరిసే కోటి కాంతులతో రైతన్నలు ఈ పండుగను జరుపుకుంటారని తెలిపారు. కనుమ నాడు వ్యవసాయ నేస్తాలైన పశువులను పూజిస్తారన్నారు. అటువంటి అన్నదాతల విషయంలో దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి కన్న కలలను.. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సాకారం చేస్తున్నారని మల్లాది విష్ణు చెప్పుకొచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ముందు జాగ్రత్త చర్యలతో సాగునీటి ప్రాజెక్టులన్ని జలకళను సంతరించుకున్నట్లు వెల్లడించారు. వైఎస్సార్ రైతు భరోసా, ఉచిత పంటల బీమా పథకం, రాయితీ విత్తనాలు, పురుగుమందులు, యాంత్రీకీకరణ పరికరాలు వంటి సంక్షేమ పథకాలతో జగనన్న ప్రభుత్వం రైతులకు అన్ని విధాలా అండగా నిలుస్తోందని ఉద్ఘాటించారు. కార్యక్రమంలో నాయకులు వెన్నం రత్నారావు, చినబాబు, చల్లా సుధాకర్, అంజిబాబు, బెజ్జం రవి, తోపుల వరలక్ష్మి, ఝాన్సీరాణి, పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

నగర సిపిఐ ఆధ్వర్యంలో భోగిమంటల్లో జీ.వో నెం.1ను దగ్ధం!

(విన్యూస్, విజయవాడ): ప్రజాస్వామిక హక్కులను కాలరాసే జీవో నెం.1 ప్రతులను దాసరిభవన్ వద్ద సిపిఐ విజయవాడ నగర సమితి ఆధ్వర్యంలో ఈరోజు తెల్లవారుజామున భోగిమంటల్లో వేసి దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా పార్టీ డిప్యూటీ కార్యదర్శి దోనేపూడి శంకర్, నగర పార్టీ కార్యదర్శి జి.కోటేశ్వరరావులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ప్రజలు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలు, ప్రజా సమస్యలపై ఆందోళనలు అణిచివేసేందుకు జగన్ ప్రభుత్వం ఆంక్షలతో నిర్బంధాలు కొనసాగిస్తుందని ప్రతిపక్షాలు ఏ కార్యక్రమం నిర్వహించాలన్నా ముందుగా గృహనిర్బంధాలు చేస్తూ రాజ్యాంగం ఇచ్చిన హక్కులను కాలరాస్తోందని, నియంతృత్వంతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న జగన్మోహన్ రెడ్డి విధానాలతో తీసుకువచ్చిన జీవో నెం. 1ను హైకోర్టు సస్పెండ్ చేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడం ప్రభుత్వానికి చెంపపెట్టు అన్నారు, అదే గనుక గత ప్రభుత్వం ఇటువంటి జీ.వో తీసుకొచ్చివుంటే జగన్మోహన్ రెడ్డి ఓదార్పు యాత్ర, పాదయాత్రల ద్వారా వేల కిలోమీటర్లు నడిచి వుండేవారా అని ప్రశ్నించేవారు.

ఈ కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శులు లంక దుర్గారావు, నక్కా వీరభద్రరావు, కార్యదర్శివర్గ సభ్యులు బుట్టి రాయప్ప, తాడి పైడియ్య, కె.వి.భాస్కరరావు, పంచదార్ల దుర్గాంబ, మూలి సాంబశివరావు, కార్యవర్గ సభ్యులు డి.వి.రమణబాబు, సంగుల పేరయ్య, కొట్టు రమణారావు, తూనం వీరయ్య, సువర్ణకంటి శ్రీధర్, ప్రజానాట్యమండలి నాయకులు ఎస్.కె.నజీర్, డివిజన్స్ కార్యదర్శులు అంబడిపూడి మోహన్ కుమార్, కాళ్ళ చిన్నప్ప, మన్నం సుబ్బయ్య, ఎఐవైఎఫ్ నాయకులు లంకా గోవిందరాజులు, బెవర శ్రీనివాసరావు, కాళ్ళ విజయ్, దొడ్డా కుమార్, లాల్ మోహన్, పంచదార్ల విజయ్, ఎ.ఐ.ఎస్.ఎఫ్ నాయకులు జి.ఓబులేసు, ఎం.సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం మంజూరు చేసిన రెండో ఎంఈఓ పోస్టులను భర్తీ చేయాలి

- ఎస్సీఎస్టీ ఉపాధ్యాయ సంఘం విజ్ఞప్తి

(విన్యూస్, విజయవాడ):విద్యా శాఖలో పరిపాలనా సౌలభ్యం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కొత్తగా మంజూరు చేసిన 692 మండల విద్యాశాఖాధికారి పోస్టులను వెంటనే భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఏపీ ఎస్సీఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శివార్జున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

జీవో నంబర్ 154 ప్రకారం హా॥ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన ఈ పోస్టులపై ప్రస్తుతం పనిచేస్తున్న మండల విద్యాశాఖాధికారుల సంఘం తమకు అనుకూలంగా లేదని లోగడ జీవో 154 ను రద్దు చేయమని హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసింది.కానీ తదుపరి ఆలోచించుకొని వేసిన రిట్ పిటిషన్ ను ఉపసంహరణ చేసుకున్నట్టుగా సమాచారం తెలుస్తోందన్నారు.

వుదత్తు వెంకటేశ్వర్లు అండ్ సన్స్ వారి
ప్రొ॥ వుదత్తు దుర్గాప్రసాదరావు
సెల్: 9849722693
మా ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు
సంక్రాంతి శుభాకాంక్షలు....
కామాక్షి జ్యూయలర్స్
వెండి, బంగారు నగల వ్యాపారం
డో.నెం: 6/257-1, మేదరుబజార్,
మచిలీపట్నం.
08672-(s)223693, (R)223250

సంక్రాంతి
శుభాకాంక్షలు
- గిరిజన ఆర్థిక సహకార సంస్థ ద్వారా రూ. 252.85 లక్షలతో 522 మంది లబ్ధిదారులకు పథకాలు అందించడం జరిగింది.
- జగనన్న గృహ నిర్మాణ పథకంలో భాగంగా ఆర్థికంగా వెనుకబడిన 46 మందికి గృహ నిర్మాణాల నిమిత్తం ప్రత్యేకంగా 28.98 లక్షలు సర్దుబాటు సహాయం అందించడం జరిగింది.
- గృహ మరమ్మత్తుల క్రింద 218 మంది యానాది, ఎరుకుల, చెంచు, గిరిజన వర్గాల ప్రజలకు రూ. 108.88 లక్షలు మంజూరు చేశాం.
- ఆర్థిక సహాయం కింద 236 మంది గిరిజనులకు వివిధ పథకాల నిమిత్తం రూ. 109.82 లక్షలు మంజూరు చేయడం జరిగింది.
ఎం.రుక్మాంగదయ్య
సహాయ సంచాలకులు
కార్యనిర్వహణాధికారి, ఎస్. టి కార్పోరేషన్
కృష్ణాజిల్లా , మచిలీపట్నం.

cell:9290977064
సంక్రాంతి శుభాకాంక్షలతో...
ప్రొ॥ కె. జ్ఞానేశ్వరరావు(నాని)
మారుతి మషాళ
వివాహాది శుభకార్యములకు అన్ని రకముల స్వీట్లు,
మషాళాలు ఆర్డర్‌పై సప్లయి చేయబడును!
చాకిరేవు పాలెం, 5 రోడ్ల సెంటర్,
సప్తగిరి కాంప్లెక్స్, మచిలీపట్నం

మచిలీపట్నం
నియోజకవర్గ ప్రజలకు,
నాయకులకు,
శ్రేయోభిలాషులకు.
సంక్రాంతి
శుభాకాంక్షలు
మీ...
కొట్టు వెంకట్రావు
మచిలీపట్నం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు

నగర ప్రజలకు, మాఖాతాదారులకు సంక్రాంతి శుభాకాంక్షలు...!
ఫోన్: 08672-221848, 223422
సెల్: 8099221848
ప్రొ॥ జంగాల ప్రశాంత్
మాకు ఎక్కడా బ్రాంచీలు లేవు.
అనుకరణలు చూసి మోసపోవద్దు..!
జంగాల
జ్యూయలర్స్ A/c
జంగాల కాంప్లెక్స్, మెయిన్‌రోడ్
మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయం ఎదుట మచిలీపట్నం.

మచిలీపట్నంలో ప్రారంభమైన ఉద్యోగ సహకార సంఘాల ఎన్నికలు.

(వి న్యూస్ మచిలీపట్నం): ఉద్యోగ సహకార సంఘాల ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేశారు. మచిలీపట్నంలోని పోస్టల్ డిపార్ట్మెంట్ ఉద్యోగుల సహకార సంఘము , భారత్ ఎలక్ట్రానిక్స్ ఉద్యోగుల సహకార సంఘాల ఎన్నికల నిమిత్తమై జిల్లా కలక్టరు , జిల్లా ఎన్నికల ఆథారిటీ, కృష్ణా, మచిలీపట్నం వారిచే ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయబడినది. మచిలీపట్నంలోని పోస్టల్ డిపార్ట్మెంట్ ఉద్యోగుల సహకార సంఘానికి ది 05.02.2023 తేదీన, బారత్ ఎలక్ట్రానిక్స్ ఉద్యోగుల సహకార సంఘానికి ది 12.02.2023 తేదీన ఎన్నికలు నిర్వహించబడతాయి. పోస్టల్ డిపార్ట్మెంట్ సంఘ నామినేషన్లు ది 28.01.2023 తేదీన , బారత్ ఎలక్ట్రానిక్స్ ఉద్యోగుల సహకార సంఘానికి ది 04.02.2023 తేదీన సంఘ కార్యాలయాల వద్ద స్వీకరింపబడతాయి. మచిలీపట్నంలోని పోస్టల్ డిపార్ట్మెంట్ ఉద్యోగుల సహకార సంఘానికి డి. నాగమల్లేశ్వరరావు, అసిస్టెంట్ రిజిస్ట్రార్, అవనిగడ్డ వారిని, బారత్ ఎలక్ట్రానిక్స్ ఉద్యోగుల సహకార సంఘానికి డి. విజయకుమార్, అసిస్టెంట్ రిజిస్ట్రార్, మచిలీపట్నం వారిని ఎన్నికల అధికారిగా నియమించారు. సంఘాల సభ్యులు ఎన్నికలలో పాల్గొనాలన్నా, ఎన్నికలలో పోటీచెయ్యాలన్నా వారు సంఘానికి డీఫాల్టర్లుగా ఉండరాదు. డీఫాల్టర్లు తమ అప్పు అపరాధ బాకీలను చెల్లించాలని లేనియడల తమ ఓటు అర్హత, పోటీచేయు అర్హత కోల్పోతారని తెలియపరచడమైనది. సంఘాల ఎన్నికల వోటర్ల జాబితా ఆయా సంఘాల నోటీసు బోర్డులనందు చూసుకొనవలసినదిగా తెలియజేసారు.

పెడనలో ఉపాధ్యాయుడు సస్పెన్షన్

(విన్యూస్–పెడన): పెడన మండలం పుల్లపాడు ఎంపిపి స్కూల్‌లో కాట్రగడ్డ హనుమంతరావు సస్పెన్షన్ అయ్యారు. డిఇఓ ఈ మేరకు సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు. గ్రామదర్శినిలో వచ్చిన ఫిర్యాదు మేరకు బంటుమిల్లి ఎంఇఓ విచారణ చేశారు.

మధ్యాహ్న భోజనం నిర్వహణలో అవకతవకలపై గత కొంత కాలంగా ఆయనపై ఫిర్యాదులు వస్తున్నాయి. గతంలో కూడా ఫిర్యాదులు వచ్చినా రాజకీయ నేతల ఒత్తిడులతో ఆయన బయటపడుతున్నారనే ప్రచారం ఉంది. ఓ ప్రజాప్రతినిధి బంధువుగా చెప్పుకోవడంతో ఎవరూ ఆయనపై చర్యలు చేపట్టలేదని సమాచారం. తాజాగా గ్రామదర్శినిలో సదరు ఉపాధ్యాయుడు వ్యవహారంపై ఫిర్యాదు రావడంతో బంటుమిల్లి ఎంఇఓ విచారణ చేశారు. ఆయన ఇచ్చిన నివేదిక ప్రకారం డిఇఓ తాహెరా సుల్తానా సదరు ఉపాధ్యాయుడు కాట్రగడ్డ హనుమంతరావును సస్పెండ్ చేస్తూ ఈనెల 12వ తేదీన ఉత్తర్వులు జారీ చేశారు. పెడన ఎంఇఓ ఎం.రాణి ఈ మేరకు సస్పెన్షన్ ఉత్తర్వులను సదరు ఉపాధ్యాయుడుకి అందజేశారు.

జివోనెంబరు1 ప్రతులనుతగలపెట్టి నిరసన

(వి న్యూస్ బాపులపాడు): రాష్ట్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యానికివిరుద్ధంగావిడుదల చేసిన జివో నెంబరు 1ను, రాష్ట్ర తెలుగు దేశం పార్టీ పిలుపు మేరకు సైకో పోవాలి సైకిలు రావాలి అనే నినాదంతో భోగిపండుగ సందర్భంగా బాపులపాడు మండల తెలుగు దేశం పార్టీ కమిటీ ఆధ్వర్యంలో జివోనెంబరు1 ప్రతులను,తగలపెట్టి, నిరసన వ్యక్తంచేశారు. ఈకార్యక్రమంలో మండలటిడిపి

అద్యక్ష,కార్యదర్శిలుదయాల రాజేశ్వరరావు పుట్టా సురేష్, రాష్ట్ర తెలుగు దేశం పార్టీ నాయకులు ఆళ్ళ వెంకటగోపాలక్రుష్ణారావు,గుండపనేని ఉమావరప్రసాద్, వేములపల్లి శ్రీనివాసరావు, మూల్పూరి సాయికళ్యాణి,చెన్నుబోయినశివయ్య,తుమ్మల జగన్ ,మండాది రవీంద్ర, మండలనాయకులు,గార్లపాటిరాజేశ్వరరావు మజ్జిగ నాగరాజు చలసాని శ్రీనివాసరావు,పాట్లూరి పణి,రొంటె శ్రీమన్నారాయణ,అచ్చన వెంకటేశ్వరరావు కంచనపల్లిరామారావు ఎనికేపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మరాఠ్వాడ యూనివర్సిటీ పేరు మార్చాలని 20 ఏళ్ల దళిత ఉద్యమం హింసాత్మకంగా ఏలా ఎదుర్కొంది.

- రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి వాగ్మారే అభిషేక్

(వి న్యూస్, లింగాపూర్): కూడా నాకు ఆ రోజు చాలా గుర్తుంది. నామంతార్ డే అంబేద్కర్ సైనికుల సుదీర్ఘ యుద్ధం విజయవంతమైంది. ఎందరో తమ రక్తాన్ని చిందించిన పేరు కోసం. ప్రాణ త్యాగం చేసిన అమరవీరులకు ఇది విజయం వంతమైన రోజు. ఉద్యమాన్ని రేడియోలో ఔరంగాబాద్ మరాఠ్వాడ యూనివర్సిటీ కి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు పెట్టారనే వార్త వినిపించింది. భీమ సైనికులు అందరూ ఆ ఆనందంలో మునిగిపోయారు. కానీ మానవతావాదుల కళ్ళలో ఈ ఆనందం వెల్లివిరిసింది. సాయంత్రం ద్వాజస్తంభం మీద రాజ్య భవనంలో మహిళా బృందం భీమ పాటలు కాచేరి. దగడఐ ఐక్ రాణి ఆకాశవాణి వడలే గవో గావ్ విశ్వవిద్యాలయానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు పెట్టారు. ఇలా ఎన్నో అంబేద్కర్ పాటలు సాయంత్రపు నిరాశమైన వాతావరణంలోకి చొచ్చుకుపోయి మానవతావాదుల చెవుల్లో వెండి సీసాన్ని కురిపించాయి. రాజభవనంలో గ్రామంలో మేము పిల్లల సంస్థ , కొంతమంది పెద్దలు మాటలను వెలిగించి అంబేద్కర్ గీతం వినడంలో ముంగిపోయాము. యూనివర్సిటీ అంటే ఏంటో మా పిల్లలకు కూడా తెలియదు. కానీ ఔరంగాబాద్ లోని కొన్ని పెద్ద స్కూల్ కి మా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు పెట్టారు. అంత అర్థమైంది. ఎక్కడి నుంచో మంటలు చెలరేగితే మరాఠవాడ మొత్తం ఉండిపోతుంది. గ్రామంలో దళితుల ఊర్లను తగలబెడుతు కుల వృత్తుల వారు తిరుగుతున్నారు. ఈ రాత్రికి కులస్తులు మా మరాఠ వాడకు వస్తారు. అప్పుడు మీరు జాగ్రత్తగా ఉ ండండి. అప్పుడు నేను మహారాష్ట్రలో జల్కోట్ గ్రామంలో లతూర్ జిల్లాలో చాలా మేమంతా భయపడ్డాం. యువతి యువకులంతా మరాఠవాడలో జాగారం చేయాలని ఏకగ్రీవంగా నిర్మించుకున్నారు. వారి చేతుల్లో కర్రలు.. అవాంఛనీయ సంఘటనలు జరిగితే కారంపోడిని ఉంచారు. మేము చిన్న పిల్లల కంపెనీ భయపడ్డాం. పేరు చెప్పి మా ఊర్లను తగలబెట్టడానికి ఇంతమంది ఎందుకు వస్తారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కీర్తిని స్కూల్లో పడేస్తారు మరి ఆయన పేరు మీద ఎంతమందికి ఎందుకంత కోపం. ఇప్పుడు అంబేద్కర్ పాటలలో పోచ్చిరాం కాంబ్లీ.గౌతం వాగ్మారే. అని విన్నాం. పేరు మార్పు పోరాటంలో దళిత విప్లవకారుడు జనార్ధన్ మేవడే. వీర మరణం పొందారు.పోచిరాం కాంబ్లీ చేతులు కాళ్లు నరికి వేశారు. మరింత తెలుసుకున్న తర్వాత చరిత్ర అర్థం చేసుకోవడం ప్రారంభమైంది. పేరు మార్పు కోసం పోరాటం విశ్వవిద్యాలయ బోర్డుని మార్చడం గురించి మాత్రమే కాదు. కనుక ఇది సమానత్వం స్వచ్ఛ. సౌభ్రాతృత్వం కోసం పోరాటం. యూనివర్సిటీ పేరు మార్చడం కేవలం ఉద్యమం కాదు. అలా ఇది సామాజిక పోరాటంగా రూపుదిద్దుకుంది. ఈ ఉద్యమం మహారాష్ట్రలలోను. దేశంలోని అతి పెద్ద పోరాటం. ఈ పోరాటంలో ఎందరో విప్లవకారులు అమరులయ్యారు. ఎంతో యువతి యువకులు ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చింది. అనేకమంది దళిత నానీలపై అత్యాచారాలు జరిగాయి , కొన్ని గ్రామంలలో దళితుల వివాసాలను బహిష్కరించారు. దళిత సోదరుల పరిస్థితి తల్లి లేని బిడ్డలా తయారయింది. ఇంత జరిగిన వీర అంబేద్కర్ సైనికులు వెనక్కి తగ్గలేదు. దళిత సోదరులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు కోసమే ఎన్నో అన్యాయాలు. దౌర్జన్యాలు. అణిచివేతలను చవిచూశారు. నామంతర్ దినోత్సవం సందర్భంగా నామంతర్ యుద్ధంలో అమరులైన నాకు తెలిపినహో, తెలియని అంబేద్కర్ సైనికులందరికీ జై భీమ్ ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ తెలంగాణ సహ సంఘటనకులు శిలానంద్ కాంబ్లీ.జర్నలిస్ట్ ధావనే ప్రకాష్.మానే మనోజ్. మగ్రే గౌతం. వింకరే ప్రకాష్. వింకరే భగవాన్.మానే మిలింద్. పాల్గొన్నారు.

మచిలీపట్నం న్యాయవాదుల సంఘ భవనంలో సంక్రాంతి సంబరాలు

(వి న్యూన్ మచిలీ పట్నం): మచిలీపట్నం న్యాయవాదుల సంఘ అధ్యక్షులు పుప్పాల శివరామకృష్ణ ప్రసాదు, ప్రదాన కార్యదర్శి చీలి ముసలయ్య ఆధ్వర్యంలో నేడు ఉదయం కోలాహలంగా సీనియర్, మహిళా,జూనియర్ న్యాయవాదులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. పలువురు సభ్యులు తెలుగు రాష్ట్రాలలో ఎంతో విశిష్టమైన, ప్రముఖమైన ఈ సంక్రాంతి విశిష్టత, ప్రాముఖ్యత గురించి తెలియజేసి, ఈ యొక్క విశిష్ట ఆనవాయితీ కొనసాగించాలని, ఇలాంటి కార్యక్రమాల వలన సభ్యుల్లో స్నేహ పూర్వక వాతావరణం పెంపొందిస్తుంది అని ఇలాంటి మంచి కార్యక్రమంనకు శ్రీకారం చుట్టిన కమిటీ కి అభినందనలు తెలియజేశారు.

MACHILIPATNAM
BAR ASSOCIATION.

CHANGE OF NAME
I, VUNDRAJAVARAPU WILSON RAJU
S/O: VUNRDAJAVARAPU EZRA
residing at 43-106/4D,Vijayawada Urban,
Indiranayak nagar,Vijayawada,NTR Dist,
AP-520015,Have CHANGED MY NAME to
VUNDRAJAVARAPU VIJAYA RAJU,
Here after my name is known as
VUNDRAJAVARAPU VIJAYA RAJU

మటన్ ధమ్ బిర్యాని మా ప్రత్యేకత
Cell:9966002727
భాషా భాయ్ మిని ఫ్యామిలీ రెస్టారెంట్
Quality & Taste Guaranteed
Shop No: 7 Police Ground Complex
Lakshmi Talkies Centre Machilipatnam

సంక్రాంతి శుభాకాంక్షలతో....
సెల్ : 9908789241
8639490489
విజయదుర్గ జనరల్ స్టోర్స్
హోల్‌సేల్ & రిటైల్
మా వద్ద నాణ్యమైన పచారీ సరుకులు మొదలగునవి లభించును.
డో.నెం. 12-69, భద్రాద్రి రామాలయం కాంప్లెక్స్,
నవకళ సెంటర్, మచిలీపట్నం

తరుగు 6%
సంక్రాంతి
Jan 2nd - 21st
ఎటువంటి మజూరి లేదు
రాళ్లపై ధర లేదు.
హైదర్ జ్యూయలర్స్
ఫోన్ : 96660 37777.

AUTO CAR SPLASH
VE WASH GENTLY, VE ALIGN QUICKLY
మార్కెట్ యార్డ్ గేటు ఎదురుగా, మాచవరం, మచిలీపట్నం.
We Do 3D Wheel Alignment, High Speed Car Foam Wash
WHEEL ALIGNMENT, WHEEL BALANCING & TYRE CHANGING
CAR FULL BODY WASH
పండుగలు మరియు ఆదివారములు పని చేయబడును
Prop : AVVN. Krishna Bandaru
Cell : 9032128666
6305677935

శ్రీ కామాక్షి రత్నాంబరేశ్వర స్వామి వారి దేవస్థానము
దేవి సెంటర్(మార్కెట్ సెంటర్), చిలకలపూడి, మచిలీపట్నం-2
ది.3-2-2023 నుండి ది.05-2-2023 వరకు
Cell: 9852036575
Cell:9291238885
Cell:9248095360

సరికొత్త రుచులతో..
రామానాయుడుపేటలో కుల్ఫీహౌస్
9908844425
KULFI HOUSE
PREMIUM KULFI
ONLINE delivery
we Undertake
Party Orders
Marraige Orders
రామానాయుడు పేట, పేర్నినాని ఇంటి దగ్గర, మచిలీపట్నం

V. FASHIONS
క్రిస్మస్ మరియు సంక్రాంతి ఆఫర్స్
ప్రతి కొనుగోలుపై డిస్కౌంట్ కలదు
50% వరకు తగ్గింపు
మచిలీపట్నం

మా ఖాతాదారులకు సంక్రాంతి శుభాకాంక్షలు...!
9985667007
9290879322
బాబులా బిర్యానీ
- చికెన్ ధమ్ బిర్యానీ - మటన్ ధమ్ బిర్యానీ - చికెన్ రోస్టు
మున్సిపల్ పార్కు పక్కన, రాజాగారి సెంటర్, మచిలీపట్నం.

సంక్రాంతి శుభాకాంక్షలతో...
శ్రీ సాయినాథ్ ఎంటర్‌ప్రైజెస్
క్లాత్ బజార్, మచిలీపట్నం - 521 001
50వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా స్పెషల్ ఆఫర్స్
Special Exchange Offer
రూ. 1499/-
రూ. 1499/-
రూ. 999/-
ఫోన్ : 08672-222939, సెల్ : 8977895429

సంక్రాంతి శుభాకాంక్షలతో.... బి.శ్రీనివాసరావు, 9290585967
బాంబే ఫ్యాషన్స్
రూ.349/-
రూ.399/- రూ.449/-
మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా, ఆంధ్రబ్యాంక్ పక్కసందు,
గజ్జల వారి వీధి, జగన్నాధపురం, మచిలీపట్నం.

సొసైటీ సభ్యులకు, రైతులకు, ప్రజా ప్రతినిధులకు
సంక్రాంతి శుభాకాంక్షలు
అనుముకొండ శ్రీనివాసరావు
సిఇఓ
మోగంటి జనార్థనరావు
చైర్‌పర్సన్
చిన్నాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్.
చిన్నాపురం, మచిలీపట్నం మండలం

మచిలీపట్నం నగర ప్రజలకు
వైకాపా నాయకులకు,
కార్యకర్తలకు
సంక్రాంతి శుభాకాంక్షలు
మీ..
బత్తిన శ్రీనివాసరావు (వాసు)
మాజీ కౌన్సిలర్-మచిలీపట్నం

డా॥ చలమలశెట్టి తనూజ, MDS
Pedodentist, Implantolgist
నగర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు..
హ్యాపీ
సూపర్ స్పెషాలిటీ డెంటల్ క్లినిక్
పిల్లలు మరియు పెద్దలను చూడటం మా ప్రత్యేకత!
డా॥ [illegible], MDS
Pedodentist, Implantolgist
డో.నెం. 25/234, టౌన్ హాల్ ప్రక్కన, బుట్టాయిపేట, మచిలీపట్నం
Ph: 08672-228777, Cell: 8106950864

సొసైటీ సభ్యులకు, రైతులకు, ప్రజా ప్రతినిధులకు
సంక్రాంతి శుభాకాంక్షలు
అనుముకొండ శ్రీనివాసరావు
సిఇఓ
బోయిన నాగవేణు వెంకట శివదుర్గాప్రసాద్ (నాగబాబు)
చైర్‌పర్సన్
చిలకలపూడి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లి॥
చిలకలపూడి, మచిలీపట్నం.

సంక్రాంతి శుభాకాంక్షలు
న్యాయమూర్తులకు, న్యాయవాదులకు,
కక్షిదారులకు,
బిజెపి నాయకులకు, కార్యకర్తలకు
సంక్రాంతి
శుభాకాంక్షలు
మట్టా లోకనాథం M.A., LL.M.,
న్యాయవాది,
బిజెపి కిసాన్‌మోర్చా కార్యదర్శి మచిలీపట్నం పార్లమెంట్.
డో.నెం. 14/422-1, ఈడేపల్లి, మచిలీపట్నం
సెల్: 985259430, 95420 38534
9848068034, ఫోన్: 08672-220817

సికింద్రాబాద్- విశాఖ వందే భారత్ రైలు.. టికెట్ ధరలో వ్యత్యాసం...!

విశాఖపట్నం : తెలుగు రాష్ట్రాల మధ్య అందుబాటులోకి రాబోయే వందే భారత్ రైలుకు సంబంధించి ఛార్జీల వివరాలు బయటకొచ్చాయి. ఇప్పటికే రైల్వే శాఖ ఈ రైలు బుకింగ్స్‌ను ప్రారంభించింది. సోమవారం (జనవరి 16) నుంచి ప్రయాణానికి గానూ ప్రయాణికులు టికెట్లు బుక్ చేసుకోవచ్చు. ఛైర్ కార్, ఎగ్జిక్యూటివ్ ఛైర్‌కార్ పేరిట రెండు తరగతులు ఈ రైల్లో అందుబాటులో ఉన్నాయి. విశాఖ నుంచి సికింద్రాబాద్ వచ్చే రైలుకు 20833, సికింద్రాబాద్– విశాఖ రైలుకు 20834 నంబర్‌ను కేటాయించారు. విశాఖ నుంచి సికింద్రాబాద్‌కు ఛైర్‌కార్ టికెట్ ధర రూ. 1,720, ఎగ్జిక్యూటివ్ ఛైర్‌కార్ టికెట్ ధరను రూ. 3,170గా పేర్కొన్నారు. అదే సికింద్రాబాద్ నుంచి బయల్దేరి వెళ్లే రైల్లో ఛైర్ కార్ టికెట్ ధర రూ. 1665, ఎగ్జిక్యూటివ్ క్లాస్ రూ. 3,120గా పేర్కొన్నారు. ఈ టికెట్ ధరలను గమనిస్తే స్వల్ప వ్యత్యానం కనిపిస్తోంది. సాధారణంగా అప్ అండ్ డౌన్ ట్రైన్ టికెట్ ధరలు ఒకేలా ఉండాల్సిన చోట ఇలా వేర్వేరుగా ఉండడంతో కొందరు గందరగోళానికి గురవుతున్నారు. అయితే, కేటరింగ్‌కు సంబంధించిన ఛార్జీలు వేర్వేరుగా ఉండడంతో ఈ వ్యత్యాసం కనిపిస్తోంది.

సికింద్రాబాద్– విశాఖ వందే భారత్ రైలు ఛైర్‌కారును టికెట్ ధరలను పరిశీలిస్తే.. బేస్ ఫేర్ రూ. 1207గా నిర్ణయించారు. రిజర్వేషన్ ఛార్జీ రూ. 40, సూపర్ ఫాస్ట్ ఛార్జీ రూ. 45, మొత్తం జీఎస్టీ రూ. 65గా పేర్కొన్నారు. రైల్లో సరఫరా చేసే ఆహార పదార్థాలకు గానూ రూ. 308 చొప్పున ఒక్కో ప్రయాణికుడి నుంచి ఛార్జీ చేయనున్నారు. అదే విశాఖ– సికింద్రాబాద్ రైల్లో బేస్ ఛార్జీని రూ. 1206గా పేర్కొన్నారు. కేటరింగ్ ఛార్జీని మాత్రం .364గా పేర్కొన్నారు. ఇక్కడే టికెట్ ధరలో 60 రూపాయల వ్యత్యాసం కనిపిస్తోంది.

సికింద్రాబాద్– విశాఖ వెళ్లే రైల్లో ఎగ్జిక్యూటివ్ ఛైర్‌కార్ ధరను పరిశీలిస్తే.. బేస్ ఫేర్ రూ. 2,485గా పేర్కొన్నారు. రిజర్వేషన్ ఛార్జీ రూ. 60, సూపర్ ఫాస్ట్ ఛార్జీ రూ. 75, జీఎస్టీ రూ. 131గా పేర్కొన్నారు. కేటరింగ్‌కు గానూ రూ. 369 వసూలు చేస్తున్నారు. అదే విశాఖ నుంచి బయల్దేరే రైల్లో కేటరింగ్ ఛార్జీని రూ. 419గా పేర్కొన్నారు. ఇక్కడ కూడా కేటరింగ్ ఛార్జీల్లో కొంత వ్యత్యాసం కనిపిస్తోంది.

వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లో ట్రైన్ షెడ్యూల్‌ను బట్టి అందించే ఆహార పదార్థాల్లో మార్పులు ఉంటాయి. ఉదయం టీ, అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, రాత్రి పూట భోజనం అందిస్తారు. ఈ కారణంగానే సికింద్రాబాద్– విశాఖ వందే భారత్ రైల్లో ఆహార పదార్థాల వ్యత్యాసం కనిపిస్తోంది. ఇక వందేభారత్ రైల్లో ఎలాంటి ఆహారపదార్థాలు అందిస్తారనేది తెలియాల్సి ఉంది. సాధారణంగా ఒక్కో రైల్వే జోన్‌లో స్థానిక ఆహారపు అలవాట్లను బట్టి ఒక్కో తరహా ఆహారాన్ని అందిస్తారు. ఒకవేళ టికెట్ బుకింగ్ సమయంలో ఆహారం వద్దనుకుంటే ఆ మొత్తాన్ని టికెట్ ధరలోంచి మినహాయిస్తారు.

సికింద్రాబాద్ నుంచి ఒక్కో స్టేషన్‌కు ఛార్జీలు ఇలా..(ఛైర్‌కార్)

సికింద్రాబాద్ నుంచి వరంగల్ – రూ. 520
సికింద్రాబాద్ నుంచి ఖమ్మం – రూ. 750
సికింద్రాబాద్ నుంచి విజయవాడ – రూ. 905
సికింద్రాబాద్ నుంచి రాజమండ్రి – రూ. 1365
సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం – రూ. 1665

ఎగ్జిక్యూటివ్ ఛార్జీలు

సికింద్రాబాద్ నుంచి వరంగల్ – రూ. 1005
సికింద్రాబాద్ నుంచి ఖమ్మం – రూ. 1460
సికింద్రాబాద్ నుంచి వియవాడ – రూ. 1775
సికింద్రాబాద్ నుంచి రాజమండ్రి – రూ. 2485
సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం – రూ. 3120

విశాఖ నుంచి ఛార్జీలు (ఛైర్‌కార్)

విశాఖ నుంచి రాజమండ్రి – రూ. 625
విశాఖ నుంచి విజయవాడ రూ. 960
విశాఖ నుంచి ఖమ్మం – రూ. 1,115
విశాఖ నుంచి వరంగల్ రూ. 1,310
విశాఖ నుంచి సికింద్రాబాద్– రూ. 1720

ఎగ్జిక్యూటివ్ ఛైర్ కార్ ధరలు

విశాఖ నుంచి రాజమండ్రి రూ. 1215
విశాఖ నుంచి విజయవాడ రూ. 1825
విశాఖ నుంచి ఖమ్మం రూ. 2130
విశాఖ నుంచి వరంగల్ రూ. 2,540
విశాఖ నుంచి సికింద్రాబాద్ రూ. 3170

జోడో యాత్రలో కుప్పకూలి.. కాంగ్రెస్ ఎంపీ మృతి

చండీగఢ్: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో కొనసాగుతోన్న 'భారత్ జోడో యాత్ర లో విషాదం చోటుచేసుకుంది. ఈ యాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ ఎంపీ సంతోఖ్ సింగ్ చౌధరీ కుప్పకూలి ప్రాణాలు కోల్పోయారు. గుండెపోటుతో ఆయన మరణించినట్లు తెలుస్తోంది.

ప్రస్తుతం భారత్ జోడో యాత్ర పంజాబ్‌లోని ఫిలౌర్ ప్రాంతంలో కొనసాగుతోంది. శనివారం ఉదయం ఈ యాత్రలో పాల్గొని రాహుల్ గాంధీతో కలిసి నడిచిన జలంధర్ ఎంపీ సంతోఖ్ సింగ్.. ఉన్నట్టుండి కుప్పకూలిపోయారు. దీంతో వెంటనే ఆయనను లూధియానాలోని ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే ఆయన మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు.హౌఎంపీ మరణవార్త తెలియగానే రాహుల్ గాంధీ యాత్రను నిలిపివేసి హుటాహుటిన ఆసుపత్రికి బయల్దేరారు.

సంతోఖ్ సింగ్.. 1946 జూన్ 18న జలంధర్‌లోని ధలివాల్ ప్రాంతంలో జన్మించారు. పంజాబ్‌లో కాంగ్రెస్ హయాంలో కేబినెట్ మంత్రిగా పనిచేశారు. 2014, 2019 సార్వత్రిక ఎన్నికల్లో జలంధర్ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేసి వరుసగా రెండు సార్లు విజయం సాధించారు.

ప్రముఖుల సంతాపం..

ఈ ఘటనపై రాహుల్ గాంధీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. "సంతోఖ్ మరణం దిగ్భ్రాంతికి గురిచేసింది. ఆయన ఎంతో కష్టపడి పనిచేసే నాయకుడు. కాంగ్రెస్ కుటుంబానికి బలమైన వ్యక్తి. యూత్ కాంగ్రెస్ నుంచి పార్లమెంట్ సభ్యుని వరకు తన జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేశారు. ఈ శోక సమయంలో ఆయన కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా" అని రాహుల్ ట్వీట్ చేశారు. జోడో యాత్రలో సంతోఖ్‌తో కలిసి నడిచిన ఫొటోలను షేర్ చేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్, పంజాబ్ మాజీ సీఎం కెప్టెన్ అమరీందర్ సింగ్ కూడా ఎంపీ మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. సంతోఖ్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

సొసైటీ సభ్యులకు, రైతులకు, ప్రజా ప్రతినిధులకు
సంక్రాంతి శుభాకాంక్షలు
ఎం.వి.వి. రామాంజనేయులు
సిఇఓ
సాక్షి బసవ చంద్రశేఖర్
చైర్‌పర్సన్
అరిశేపల్లి కోట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లి॥
అరిసేపల్లి, మచిలీపట్నం, మండలం

సొసైటీ సభ్యులకు, రైతులకు, ప్రజా ప్రతినిధులకు
సంక్రాంతి శుభాకాంక్షలు
కె.నాగమల్లేశ్వరరావు
సిఇఓ
అనిశెట్టి పాండురంగారావు
చైర్‌పర్సన్
భోగిరెడ్డిపల్లి ప్రాథమిక వ్యవసాయ
సహకార పరపతి సంఘం లిమిటెడ్

సొసైటీ సభ్యులకు, రైతులకు, ప్రజా ప్రతినిధులకు
సంక్రాంతి శుభాకాంక్షలు
తోట సుధాకర్‌బాబు
సిఇఓ
వేమూరి బదరీనారాయణ
ప్రెసిడెంట్
బందరు కోట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లి॥
బందరుకోట, మచిలీపట్నం.

కృష్ణాజిల్లా ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు
ఆర్టీసి సిబ్బందికి
సంక్రాంతి శుభాకాంక్షలు
గద్దె నాగేశ్వరరావు
జిల్లా ప్రజా రవాణా అధికారి,
మచిలీపట్నం, కృష్ణాజిల్లా

సంక్రాంతి శుభాకాంక్షలతో...
Dr. ఆర్ లక్ష్మి BHMS., M.D(HOMEO)
HOMEO DOCTOR
గుడివాడ ఏలూరు రోడ్డులో మోర్ సూపర్ మార్కెట్ పక్కన
ప్రతిరోజు సాయంత్రం 5గం॥ల నుంచి 9గం॥ల వరకు
మచిలీపట్నంలో.. ప్రతి ఆదివారం ఉదయం 10గంటల నుంచి 1 గంట వరకు
వాసుదేవ మెడికల్స్ అండ్ జనరల్ స్టోర్స్
రామానాయుడు పేట, మచిలీపట్నం
క్లినిక్ నెం : 08672- 225623, సెల్:9393921165

Owned by EDITOR and Publisher: PREM NATH THOKALA, 26/152, Buttaipet, Machilipatnam, Krishna Dist.,Printed at Sri Lakshmi Ofset
Printer binders, D.no : 32-26-126/13, opp BSNL Bhavan, Chuttagunta, Vijayawada-4. ph:08672 227347.,cell 9848667347 - RNI NO: APTEL/2015/65279